జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 22 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :189 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: నమి సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 12:42 । చంద్రాస్తమయం: 12:23 తిథి: శుద్ధ అష్టమి ఉ. 7:33 వరకు, తదుపరి నవమి నక్షత్రం: స్వాతి రా. 1:38 వరకు, తదుపరి విశాఖ యోగం: సాధ్యం రా. 10:08 వరకు, తదుపరి శుభం కరణం: బవ ఉ. 7:33 వరకు, తదుపరి బాలువ రా. 8:02 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి సృష్టి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్

# గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు

- ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు
- దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ఒప్పందం సాకారం
- ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
- సీఎం చంద్రబాబుతో యూఏఈ మంత్రి భేటీ



**అమరావతి**

ఏపీ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు వేస్తున్నాయి. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన వేదికగా జరిగిన అంతర్జాతీయ చర్చలు ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులుగా మారుతున్నాయి. రాష్ట్రాన్ని అంతర్జాతీయ ఆహార శుద్ధి హబ్‌గా మార్చే దిశగా ప్రతిష్టాత్మకమైన యూఏఈ ఫుడ్ క్లస్టర్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సాకారమవుతోంది. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ప్రతిష్టాత్మక ఒప్పందం సాకారమైంది. ఆంధ్రప్రదేశ్?లో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సచివాలయంలో - మిగతా3లో



2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే
## 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

- జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి నిమ్మల శ్వేతపత్రం విడుదల
- ముఖ్యమైన ప్రాజెక్టులు స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 2028కి 36 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటన

2లో

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు


## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



# ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



## మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

## విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన





## ఉపరాష్ట్రపతితో రాష్ట్ర మంత్రుల భేటీ

**న్యూఢిల్లీ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలువురి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగానే కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివద్ధి, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మార్కెటింగ్ సదుపాయాల బలోపేతం, రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు గురించి చర్చించారు.

# సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

- నేరం ఆధునికమైతే.. పోలీస్ అంతకంటే ఆధునికం కావాలి
- ఫ్యూచర్--రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్‌లో హోం మంత్రి అనిత
- అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం: డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



**అమరావతి**

నేరాల స్వరూపం రోజురోజుకు సాంకేతికత ఆధారంగా మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ కూడా అంతకంటే ఆధునికంగా, వేగవంతంగా, ప్రజాకేంద్రీకతంగా రూపాంతరం చెందాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదిక లో నిర్వహించిన రిట్రీట్‌లో హోం మంత్రి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉన్నత పోలీసు అధికారులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. 2001లో అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పోలీసు సంస్కరణల రిట్రీట్ సంప్రదాయాన్ని 25 సంవత్సరాల అనంతరం అదే దూరదష్టి, అదే సంస్కరణల స్ఫూర్తితో పునరుద్ధరించడం చారిత్రాత్మకమని హోంమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ సవాళ్లను ముందుగానే అంచనా వేసి పోలీసు వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్‌రాజకీయాలు, వామపక్ష తీవ్రవాదం, మతకలహాలను గణనీయంగా అదుపులోకి తీసుకురాగలిగామని పేర్కొన్న హోంమంత్రి, ప్రస్తుతం సైబర్ నేరాలు, రౌడీయిజం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆధునిక నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు కూడా అత్యాధునిక సాంకేతిక - మిగతా3లో

# విద్యార్థుల వెంటే ప్రభుత్వం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా స్పందించారు. ఇది జాతీయ సమస్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో 'మంగళ్ మిలన్' పేరుతో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సమావేశం అనంతరం ఎన్డీఏ నేతలకు, ఎంపీలకు ప్రధాని మోదీ చేసిన కీలక సూచనలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష పేపర్ లీక్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్టీఏలు), దేశ ఆర్థిక పురోగతి తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు.

### 'నీట్ పేపర్ లీక్ జాతీయ సమస్య'

నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారని కిరణ్ రిజిజు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల వెంటే నిలుస్తుందని, ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశమని ప్రధాని పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా, జాతీయ సమస్యగా భావించి పరిష్కరించాలని ప్రధాని సూచించారని చెప్పారు. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశించినట్లు రిజిజు తెలిపారు. అవసరమైతే న్యాయ నిపుణులతో సంప్రదించి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో జరిగే పేపర్ లీక్ ఘటనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

### 'మనందరి బాధ్యత అదే

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలని ప్రధాని మోదీ తెలిపినట్లు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని, కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించినట్లు తెలిపారు. పిల్లలను రెచ్చగొట్టొద్దని, తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభమని అన్నారు. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టమని, వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నట్లు చెప్పారు. నీట్ పరీక్షలో అక్రమాలపై నివేదికలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకుందని, కిరణ్ రిజిజు తెలిపారు. ఈ వ్యవహారంలో 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా రీ-ఎగ్జామ్‌ను విజయవంతంగా నిర్వహించి వెంటనే ఫలితాలను సైతం వెల్లడించామన్నారు.

### 'రైతుల ప్రయోజనాలే ముఖ్యం'

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇటీవల దేశం సాధించిన విజయాలు, వివిధ దేశాలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై ప్రధాని, ఎంపీలకు వివరించారని చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకున్న ఎఫ్టీఏలపై మాట్లాడిన ప్రధాని, రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు రిజిజు వెల్లడించారు. ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకున్నా రైతుల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలే తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులను కూడా సమావేశంలో స్వాగతించినట్లు పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు అవకతవకలు, పరీక్ష రద్దు అనంతరం విద్యార్థుల ఆత్మహత్యల అంశాలపై ప్రధాని మోదీ మౌనంగా ఎందుకు ఉంటున్నారంటూ విపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని సీజేపీ నిరసనలు చేపట్టింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తోంది.

# 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ

మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

### విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

### అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్? అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి

ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆవేదనను గౌరవించాలని, వారి గొంతును బలప్రయోగంతో అణచివేయడాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని అన్నారు. విద్యార్థుల నిరసనలపై సానుకూలంగా స్పందించిన తొలి మంత్రి పాశ్వాన్ కావడం గమనార్హం. విద్యార్థి ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వారితో సమావేశమై సమస్యలపై చర్చించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. అయితే నిరసనలు హద్దులు దాటి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అయినప్పటికీ అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నీట్ సహా పోటీ పరీక్షల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ విద్యార్థుల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రానికి సూచించారు.

# బ్రిటన్‌లో నూతన శకం




బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మాంచెస్టర్‌లో జన్మించిన ఆమె తండ్రి దీపక్ నాండీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాగా, తల్లి బ్రిటన్ జాతీయురాలు. లీసా 2010 నుంచి విగాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఢిల్లీలో ఉద్రిక్తత



నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.

చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం



సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్)ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్? తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్‌లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్? పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

### అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్? దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతికి సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్? ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్? ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్? ప్రయత్నించింది.

### ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి?

కశ్మీర్?లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్? ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్? 23న జరిగిన క్యాబినెట్? కమిటీ ఆన్? సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్? నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్?కు? ముందస్తు సమాచారం అందిస్తోంది. గత వర్షాకాలంలో భారత్? ఏకంగా 23 సార్లు పాకిస్థాన్?కు వరద హెచ్చరికలు జారీ చేసింది.

### భారత్ చేపడుతున్న ప్రాజెక్టులు

ప్రస్తుతం భారత్ తన పరిధిలోని సింధు జలాలను శాస్త్రీయంగా, గరిష్ఠంగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా చీనాబ్ బేసిన్‌లో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో ప్రధానమైనవి: సవాల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు (1856 మెగావాట్లు), పకాల్ దుల్ ప్రాజెక్టు (1000 మెగావాట్లు), రాట్లే ప్రాజెక్టు (850 మెగావాట్లు) , కిరు ప్రాజెక్టు (624 మెగావాట్లు), క్వార్ ప్రాజెక్టు (540 మెగావాట్లు) ఉన్నాయి. వీటితోపాటు సలాల్?, బాగ్లిహార్ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, డ్యామ్ భద్రతను, సామర్థ్యాన్ని పెంచునున్నారు.

# సిదిరిని భయపెడుతున్న కేసులు

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో శ్రీకాకుళం జిల్లా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కీలక నాయకుల చుట్టూ వరుసగా వివాదాలు నెలకొంటుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జిల్లాలో పలువురు ప్రముఖ నేతలు వివిధ కారణాలతో వార్తల్లో నిలిచిన నేపథ్యంలో, ఇప్పుడు మాజీ మంత్రి సీదరి అప్పలరాజు పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆయనపై నమోదైన కేసు, అరెస్టు జరిగే అవకాశాలపై జరుగుతున్న ప్రచారం జిల్లాలో రాజకీయ చర్చలకు దారితీస్తోంది. గతంలో పార్టీ తరఫున దూకుడుగా స్పందిస్తూ అధికార పక్షంపై విమర్శలు చేసిన నాయకుల్లో సీదరి అప్పలరాజు ఒకరు. జిల్లాలో పార్టీ తరఫున బలమైన స్వరం వినిపించే నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. అయితే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం వ్యవహారం ఆయనను ఇబ్బందుల్లోకి నెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో ఆయన కుమారుడు ఆరవ్ వర్మ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, వేగంగా బైక్ నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన అనంతరం ఆరవ్ వర్మను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో మాజీ మంత్రి పాత్రపై కూడా పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందనే అనుమానాలపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రిపై కూడా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ న్యాయ సంహిత లోని 61(2), 238, 240, 242, 249, 49 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ కేసు ఆధారంగా తదుపరి చర్యలు ఏముంటాయన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీ మంత్రి అరెస్టు జరిగే అవకాశముందంటూ పలాస ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటివరకు పోలీసులు అధికారికంగా అలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు సీదరి అప్పలరాజు కూడా ఈ ఘటనపై బహిరంగంగా స్పందించలేదు. ఆయన మౌనం కూడా ఈ వ్యవహారంపై మరిన్ని చర్చలకు కారణమవుతోంది. సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆయన న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కేసు పురోగతిని దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయపరమైన చర్యలపై చర్చిస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో పోలీసు అధికారులు కూడా ఈ కేసును అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సమాచారం. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వివిధ కారణాలతో వార్తల్లో నిలిచిన పరిస్థితుల్లో, ఇప్పుడు మాజీ మంత్రి చుట్టూ నెలకొన్న ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# లోకల్ బాడీ ఎన్నికల్లో జనసేన లొల్లి

**గుంటూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీపై ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలు కూటమిలో అగ్గి రాజేస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన, టీడీపీ నేతల మధ్య సీట్ల పంచాయతీకి దారితీసే అవకాశం ఉంది. అయితే టీడీపీ క్యాడర్ స్పందించి ఎలాంటి ప్రకటనలు చేయకుండా పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రాబోయే ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని ఏ పార్టీ ఎన్నెన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనే అంశంపై టీడీపీ నాయకులెవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ అధినేతల చంద్రబాబు క్యాడర్‌ను ఆదేశించారు. పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు శనివారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, అనవసర చర్చలకు అవకాశం ఇచ్చేలా ఏ ఒక్కరూ వ్యవహరించవద్దని హెచ్చరించారు. కూటమి భాగస్వామ్య పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య విభేదాలు సృష్టించడానికి గొడ్డలి పార్టీ వైసీపీ కాచుకుని కూర్చుందని, ఈ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఎన్నికల కార్యాచరణను మరింత బలోపేతం చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో వచ్చే నెల మొదటి లేదా రెండో వారంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటు గురించి టీడీపీ నేతలు చర్చించవద్దని, పోటీ చేసే స్థానాలపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ అంశాన్ని కూటమి పార్టీల అగ్రనాయకత్వం సరైన సమయంలో చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంపైనే ఫోకస్ చేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి అద్భుత ఫలితాలు సాధించేలా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల గుంటూరులో కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేనకు బలం ఉన్న ప్రతి చోటా తాము తప్పకుండా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసైనికులు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, క్షేత్రస్థాయిలో బలాబలాలు చూసుకుని సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి జన సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాటి సార్వత్రిక ఎన్నికల ఫార్ములా స్థానిక ఎన్నికలకు వర్తించదని, ఈసారి సీట్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు పోటీ చేసేందుకు జనసేనలో తగిన ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తామన్నారు. కూటమిలోని మిత్రపక్షాలతో తగిన సమన్వయం చేసుకుంటూనే, జనసేన శ్రేణులంతా ఎన్నికలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రకటనతో కూటమిలో సీట్ల సర్దుబాటుపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.



# స్వర్ణగ్రామాలుగా మార్పు

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు స్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థకు ఇప్పుడు కొత్త గుర్తింపు తీసుకురావాలని కూటమి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ కార్యాలయాల పేర్లను మార్చిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ మార్పు ప్రజల్లో స్పష్టంగా కనిపించేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త నేమ్‌బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో ఇకపై "సచివాలయం" అనే పేరుకు బదులుగా "స్వర్ణ గ్రామం" "స్వర్ణ వార్డు" పేర్లు అధికారికంగా మరింత ప్రాధాన్యం పొందనున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 అక్టోబర్ 2న ప్రారంభించింది. ఆ తర్వాత ఈ వ్యవస్థ ద్వారా పలు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం పేర్లలో మార్పు తీసుకొచ్చింది. అధికారిక రికార్డుల్లో కొత్త పేర్లు అమల్లోకి వచ్చినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇప్పటికీ చాలా మంది వాటిని సచివాలయాలుగానే పిలుస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం కొత్త చర్యలకు శ్రీకారం చుట్టిందిరాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 15 వేలకుపైగా కార్యాలయాల వద్ద ఒకే నమూనాలో కొత్త నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బోర్డుల రూపకల్పన, పరిమాణం, నాణ్యత విషయంలో కూడా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఆరు మిల్లీమీటర్ల అక్రిలిక్ షీట్‌తో పాటు ౩8 అడుగుల ఏసీపీ ( బోర్డులను తయారు చేయాలని నిర్ణయించింది. ఈ బోర్డుల తయారీ, సరఫరా బాధ్యతలను గుంటూరు జిల్లా తాడేపల్లి లోని నెక్స్టోరా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించింది. బోర్డుల తయారీ పూర్తయ్యే కొద్దీ వాటిని వేగంగా సంబంధిత కార్యాలయాలకు చేరవేసి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మొత్తం ప్రక్రియను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించింది. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లు (, సంబంధిత శాఖల అధికారులు బోర్డులను స్వీకరించి ప్రతి కార్యాలయం వద్ద సక్రమంగా అమర్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బోర్డులు ఎలాంటి నష్టం లేకుండా అందాయని నిర్ధారించిన తర్వాత అధికారుల సంతకం, కార్యాలయ ముద్రతో వాటిని నమోదు చేయాలని కూడా స్పష్టం చేసింది. అంతేకాకుండా బోర్డుల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసి, జిల్లా కోఆర్డినేటర్లు మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. రాజకీయంగా కూడా ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. గతంలో సచివాలయ భవనాల రంగులు ఒక రాజకీయ పార్టీని గుర్తు చేసేలా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భవనాలకు రాజకీయ పార్టీలను ప్రతిబింబించే రంగులు ఉండకూడదనే విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పుడు కొత్త పేర్లతో పెద్ద నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో కొత్త గుర్తింపును బలపరచాలని భావిస్తోంది. మరోవైపు, ఈ వ్యవస్థను ప్రారంభించింది తమ ప్రభుత్వమే కాబట్టి పేర్లు మారినా ప్రజలు దాని ఆరంభాన్ని గుర్తుంచుకుంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ అంశం పరిపాలనతో పాటు రాజకీయ చర్చలకు కూడా కేంద్రబిందువుగా మారింది.



## గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా భేటీ అయింది. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై సీఎంతో యుఏఈ ప్రతినిధుల బృందం చర్చించారు.

నేరుగా అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి: ఈ ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. తాజాగా జరిగిన చర్చలతో ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చాయి. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) రంగంలో రాష్ట్రవ్యాప్తంగా బలమైన వాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య అధికారిక భాగస్వామ్యం కుదిరింది. రాష్ట్రంలో విస్తారంగా పండే మామిడి, అరటి, కోకో సహా వివిధ రకాల నాణ్యమైన ఉద్యానవన పంటలను గల్ఫ్ దేశాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు నేరుగా ఎగుమతి చేసేలా ఈ వ్యాల్యూ చైన్‌ను నిర్మిస్తారు.

దీనివల్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడమే కాకుండా, స్థానిక రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుంది. అలాగే ఆహార శుద్ధి రంగంలో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో యూఏఈ దేశ ప్రతినిధులతో పాటు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల విభాగం, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ) ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం రాష్ట్ర వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి కొత్త ఊపును ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరించారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు. విధ్వంసమైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందుకెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021కల్లా పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.

పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్?కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డకి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశల పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

"ఐదేళ్ల వైఎస్సార్సీపీ విధ్వంస పాలనతో చాలా నష్టపోయాం. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలు మళ్లీ దారిలోకి వస్తున్నాయి. 2014-2019 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగాయి. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేశాం. మరో ఐదేళు పాలన కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ విధ్వంసంతో పాలన మొదలుపెట్టారు." -నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి

ఎవరెంత హెచ్చరించినా ఖాతరు చేయలేదు: పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు కూడా ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారని ఆరోపించారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.

ఏజెన్సీలు, కాంట్రాక్టులు రద్దు చేయవద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఎవరెంత హెచ్చరించినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖాతరు చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు. 17 నెలల పాటు ఏజెన్సీ, అధికారులు లేకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తప్పిదం చేసిందని 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రంవాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారని తెలిపారు. 17 నెలలపాటు కాలయాపన చేయడమే తప్పిదమని నాడు చెప్పారని ఇంకా ఇది ప్రకృతి తప్పిదం కాదని మానవ తప్పిదమని నాటి ప్రభుత్వానికి నిపుణులు రిపోర్టు ఇచ్చారని వెల్లడించారు.

## సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 112 అత్యవసర స్పందన వ్యవస్థ ద్వారా స్పందన సమయాన్ని గణనీయంగా తగ్గించామని, పోలీసింగ్‌లో 'గోల్డెన్ టైమ్' అత్యంత కీలకమని హోంమంత్రి పేర్కొన్నారు. వేగవంతమైన స్పందన వల్ల నేరస్థులను త్వరగా అదుపులోకి తీసుకురావడంతో పాటు బాధితుల్లో భరోసా పెరుగుతుందని అన్నారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. రాబోయే 20 సంవత్సరాల సవాళ్లను ఎదుర్కొనే అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమన్నారు. మారుతున్న నేరాల స్వరూపాన్ని దష్టిలో పెట్టుకుని 10 కీలక అంశాలతో కూడిన భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. సాంప్రదాయ పోలీసింగ్‌కు బదులుగా డిజిటల్, టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధన కోసం 0--3 సంవత్సరాలు (స్వల్పకాలిక), 3--7 సంవత్సరాలు (మధ్యకాలిక), 7--20 సంవత్సరాలు (దీర్ఘకాలిక) దశలవారీ కార్యాచరణ ప్రణాళికతో ఏపీ పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## క్రెడిట్ కోసం కమలం...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలోపేతం కావడానికి ప్రయత్నాలు ఎన్నికలకు మూడేళ్ల ముందు ప్రారంభించినట్లు కనిపిస్తుంది. ఇప్పటి వరకూ కొంత ఆలోచన చేస్తూ.. తన పార్టీ కార్యక్రమాలకే పరిమితమవుతున్న నేతలు ఇకపై రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రపైనా జనంలో చైతన్యం తెచ్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించిందని అనుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇటీవల బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ నేతృత్వంలో పోలవరం పర్యటనకు బయలుదేరి వెళ్లారరు. పోలవరం ప్రాజెక్టు పూర్తవుతున్న దశలో జాతీయ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చింది కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ అన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. అందుకే తాజాగా జరిగిన పార్టీ సమావేశంలోనూ బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ కీలక వ్యాఖ్యలు రాజకీయంగా హాట్ టాపిక్ అయ్యాయి. పోలవరంపై క్రెడిట్ తీసుకోవడంలో విఫలమయ్యామని మాధవ్ అన్నారు. అమరావతికి నిధులు, సీమకు ప్రాజెక్టులు ఇచ్చినా చెప్పుకోలేకపోయామని అనడం వారు ఇకపై కేంద్ర నిధుల ప్రస్తావన పదే పదే ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రజల ముందు తలెత్తుకుని చెప్పుకోవాల్సిన నేతలు, ఇన్నాళ్లూ మౌనంగా ఉండటం వల్ల నష్టపోయామని బీజేపీ రాష్ట్ర నేతలు గుర్తించారు. కూటమిలో ఉంటూనే రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రను తెలియ చేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే గెలిచే శక్తి ఉండాలి . సీట్లు అడగడం ముఖ్యం కాదు గెలవగలమన్న నమ్మకం పార్టీ నాయకత్వానికి కల్పించాలి. పార్టీకి ఇప్పుడే మళ్లీ మంచి వాతావరణం ఉందని, మరో స్టెప్ ఎక్కాలని భావిస్తున్నారు. కూటమిలో కార్యకర్తలకు అన్యాయం జరిగితే పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అలాగే ఇకపై యాచించడం అంటూ ఏమీ ఉండకుండా శాసించే స్థాయికి ఎదగాలని, మనకు అవతలి వారి అవసరం ఎంత ఉందో.. దానికి రెట్టింపు అవసరం మనతో వారికీ ఉందని బీజేపీ నేతలు నేటికీ గుర్తించి ఇక కార్యాచరణకు సిద్ధమయ్యారు. అందుకే ఇక వరస సమావేశాలు నిర్వహించడమే కాకుండా కేంద్ర నాయకులను కూడా రాష్ట్రానికి రప్పించి పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# చిన్న జగ్గంపేటలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు





**వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు మేలు**
**ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ శర్మ**
**ఈ నెల 24లోగా ప్రతి పంటకు బీమా చెల్లించాలి**
**: ఏడీఏ పి. స్వాతి**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో 'ఆత్మ' సంస్థ సౌజన్యంతో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) పి. స్వాతి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ. సీతారామ శర్మ, ఐ. సుధీర్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి డి. సంజీవ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శర్మ మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి మెట్ట ప్రాంత రైతులు నీటి లభ్యత తక్కువగా ఉండే ఆరుతడి పంటలైన అపరాలు, రాగులు, కొర్రలు, మొక్కజొన్న సాగుపై దృష్టి సారించాలని సూచించారు. దఅనంతరం ఏడీఏ పి. స్వాతి మాట్లాడుతూ, ప్రతి పంట సాగు చేసిన రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమాను ఈ నెల 24వ తేదీ లోగా చెల్లించాలని స్పష్టం చేశారు. ఎకరాకు రూ. 2000/- చొప్పున మీసేవ కేంద్రాల్లో లేదా ఏదైనా బ్యాంకులో బీమా ప్రీమియం కట్టవచ్చని తెలిపారు. ఒకవేళ పంట నష్టం వాటిల్లితే రైతులకు ఎకరాకు రూ. 40,000/- చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవగాహన సదస్సులో మండల ఉద్యాన అధికారి వై. సోమరాజు శేఖర్, మండల వ్యవసాయ అధికారి కే.వీ.వీ. సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వాయర్ లో ఆత్మహత్యలు నివారించడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు

**: సిపిఎం నాయకులు ధర్నా**




**గుంతకల్లు జులై 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని, గుంతకల్లు రిజర్వాయర్లలో ఆత్మహత్యలు నివారించ దంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, రిజర్వాయర్లలో ఆత్మహత్యలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టా లని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని ప్రజలు త్రాగడానికి ఆనాటి ప్రభుత్వాలు నిర్మించిన రిజర్వాయర్లు లో ఈ మధ్యకాలంలో వరుసగా రిజర్వాయర్లో ఆత్మహత్య లు చేసుకుంటున్నా వారి సంఖ్య పెరుగుతా ఉంది వీటిని నివారించడానికి గట్టి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. దీని వలన త్రాగునీటిపై పట్టణ ప్రజలు ఆందోళన చెందడం జరుగు తోంది. సోషల్ మీడియాలో పత్రికలలో రిజర్వాయర్లో ఆత్మహత్యలు అని వార్తలు చూసి ప్రజలు అవాక్కవు తున్నారు. ఈ నీరు త్రాగి మేమేం కావాలని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసి కూడా భద్రత చర్యలు చేపట్ట లేకపోతున్నారు. అలాగే త్రాగడానికి నీటిని వదులు తున్నారు. ఈ నీరు పట్టు కోవాలా వద్దా త్రాగాలా వద్దా అని ఆందోళన చెందుతు న్నారు. నీరు వదిలే ముందు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారుల మీద ఉంది ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు ఇవి ఏమి చేయకుండా నీరు వదిలితే అవి తాగి ప్రజలు అనారోగ్య పాలు కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నీటిని శుద్ధి చేశాము అని ప్రజలకి ధైర్యం ఇవ్వాలి. అలాగే గౌరవ ఎమ్మెల్యే కూడా దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి గట్టి భద్రత ఏర్పాట్లు చేసే విధంగా చర్య లు తీసుకోవాలి రిజర్వాయ ర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి, సిసి కెమెరాలు పెట్టాలి నిరంతరం వాచ్మెన్ ప్రహారా కాయాలి అప్పుడే ఆత్మహత్యలు నివారించవ చ్చు అంటు ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రాస్తారోకో విరమించేది లేదని రెండు గంటలసేపు రోడ్డుపై బైఠాయించారు. అనంతరం పోలీసులు కలగజేసుకొని రాస్తారోకోను బలవంతం గా విరమింపచే శారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, సురేంద్ర పట్టణ కమిటీ సభ్యులు చంద్ర, అబ్దుల్లా, సూరి, రాము నాయక్, ఉల్లిగప్ప, తిమ్మప్ప, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, రజక సంఘం నాయకులు రాము, నాగరాజు, శాఖ కార్యదర్శు లు ఖాదర్, ఈరన్న, రవి, మస్తాన్, జి ఎన్ మోహన్, ఫక్రుద్దీన్, వీరేష్ మహిళా సంఘం నాయకురాలు సుగుణ, రాణి, భాగ్యమ్మ, గిరిజమ్మ, శారద, వెంకట లక్ష్మి, శివమ్మ, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న విశ్వమానవవేదిక నిత్యాన్నదాన సేవలు.


**10 గ్రామాల్లో ఆదరణ లేని వృద్ధులకు**
**ప్రతీరోజూ ఇళ్ల వద్దకే భోజన క్యారేజీలు.**





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 21.** కాలేకడుపులకు కాస్త అన్నం పెడదాం అనే పవిత్ర ఆశయంతో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ప్రారంభమైన విశ్వమానవవేదిక నిత్యాన్నదాన సేవలు నానాటికీ విస్తరిస్తూ నేటికి విజయవంతంగా 3,900 రోజులు పూర్తి అయ్యిందని విశ్వమానవ వేదిక అధ్యక్షులు మల్లుల సురేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 నవంబర్ 17వ తేదీన పాలకొల్లు పట్టణంలో ఆదరణ లేని వృద్ధులు, యాచకుల వద్దకే నేరుగా వెళ్లి భోజనం అందించేలా ఈ సేవలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. పాలకొల్లు పట్టణంతోపాటు పాలకొల్లు,పోడూరు మండలాల పరిధిలోని 10 గ్రామాల్లో విశ్వమానవవేదిక నిత్యాన్నదానాన్ని విస్తరించినట్లు వివరించారు. ఈ జులై 21 నాటికి ఏకధాటిగా 3,900 రోజుల పాటు ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం ఎంతో తృప్తిని ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాల్లోని నిరుపేద వృద్ధులకు ఈ సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పాలకొల్లు పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఆదరణ లేని అనాథ వృద్ధులు, యాచకులు ఆకలితో ఇబ్బంది పడుతుంటే సెల్ నెంబర్ 9652256999 కు ఫోన్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం అందిన వెంటనే వారికి ప్రతిరోజూ క్రమం తప్పకుండా భోజనం క్యారేజీ పంపించే ఏర్పాటు చేస్తామని మల్లుల సురేష్ స్పష్టం చేశారు.

# సోనమ్ వాంగ్ చుక్ ఉద్యమానికి సంఘీభావంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**గుంతకల్లు జులై 21 (ప్రజా జ్యోతి):** నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్ చుక్ ఉద్యమానికి సంఘీభా వంగా మంగళవారం గుంతకల్లు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణ భగత్ సింగ్ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం దేశ విద్యావ్య వస్థ ఎంత దారుణ స్థితిలో ఉందో చూపిస్తోందని అన్నారు. 2024లో నీట్ పేపర్ లీక్ జరిగినప్పుడు కూడా ధర్మేంద్ర ప్రధానే కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని, 2026లో మరో సారి లీక్ జరిగినా అదే మంత్రి కొనసాగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శిం చారు. ఈ దేశ యువత ఎందుకూ పనికిరాదని చెప్పేవారికి, లక్షలాది మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా పోరాటాలకు దిగడం సమాధానం" అని పేర్కొ న్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సోనమ్ వాంగ్ చుక్‌తో చర్చలు జరపాలని, నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మ హత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మంగళ వారం ఢిల్లీలో శాంతియు తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సిగ్గుచేటని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు వీధుల్లోకి వచ్చి తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నా అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం స్పందిం చకపోవడం అత్యంత దుర్మార్గమని, అలాగే రాష్ట్రంలో ప్రధాన ప్రతిప క్షంగా ఉన్న వైఎస్సార్సీపీ కూడా ఈ అంశంపై స్పందించకపోవడం బాధ్యతారాహిత్య మని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ రాకేష్, ఎస్ ఆర్ కన్సల్టెన్సీ డైరెక్టర్ చొక్కా సునీల్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు, డివైఎఫ్ఐ నాయకులు రంగా, కిషోర్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాఇష్టాన్ని గుర్తించండి!..

**"పోలవరం"ముంపు నిర్వాసితులు!..**



**వి.ఆర్.పురం,జులై21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మాఇష్టాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పోలవరం ప్రాజెక్టుముంపు వరరామచంద్రాపురం బాధితులు తహసీల్దార్ సరస్వతి,కి వినతిపత్రాన్ని సమర్పించారు. మంగళవారం ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం,లేదా తూర్పుగోదావరి జిల్లా,గోకవరం ప్రాంతాల్లో నివాసానికి అనుకూలంగా ఉన్నందున మా యొక్క వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.మాకు చూపించిన భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేనందున భవిష్యత్లో ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉన్నందున మాఇష్టానికి అనుకూలంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లా,గోకవరం ప్రాంతంలో,ఏలూరు జిల్లా కొయ్యలగూడెం,ప్రాంతాల్లో పునరావాసం కలిపించాలని కోరారు. తిరువూరు వెళ్లుటకు మేము విభేదించాము,700 మంది ఏకగ్రీవంగా మేము కోరుకుంటున్న ప్రాంతంలో ఇవ్వాలని వేడుకుంటున్నాము.మా అంగీకారాన్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## మాఇష్టాన్ని గుర్తించండి!..
## "పోలవరం"ముంపు నిర్వాసితులు!..



**వి.ఆర్.పురం,జులై21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మాఇష్టాన్ని గుర్తించి, మా త్యాగాలను పరిగణన లోకి తీసుకోవాలని పోలవరం ప్రాజెక్టుముంపు వరరామచంద్రాపురం బాధితులు తహసీల్దార్ సరస్వతి,కి వినతిపత్రాన్ని సమర్పించారు. మంగళవారం ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం,లేదా తూర్పుగోదావరి జిల్లా,గోకవరం ప్రాంతాల్లో నివాసానికి అనుకూలంగా ఉన్నందున మా యొక్క వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.మాకు చూపించిన భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేనందున భవిష్యత్లో ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉన్నందున మాఇష్టానికి అనుకూలంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లా,గోకవరం ప్రాంతంలో,ఏలూరు జిల్లా కొయ్యలగూడెం,ప్రాంతాల్లో పునరావాసం కలిపించాలని కోరారు. తిరువూరు వెళ్లుటకు మేము విభేదించాము,700 మంది ఏకగ్రీవంగా మేము కోరుకుంటున్న ప్రాంతంలో ఇవ్వాలని వేడుకుంటున్నాము. మా అంగీకారాన్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## పోలవరం జిల్లా టాపర్ గా నిలిచిన కోతులగుట్ట గురుకుల పాఠశాల విద్యార్థిని లాస్యప్రియ మాధురి....

**561మార్కులతో ఏజెన్సీలో ఆదివాసీ బిడ్డ ప్రభంజనం.....**




**కూనవరం,జులై21( ప్రజా జ్యోతి )**కూనవరం మండలం ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అండ్ పాఠశాల కోతులగుట్ట నందు చదువుతున్న విద్యార్థిని పెనుబల్లి లాస్యప్రియ మాధురి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 561/600 మార్కులు సాధించి పోలవరం జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి జిల్లా టాపర్ గా నిలిచారు.ఈ ఘనతకు గుర్తింపుగా ఆమెకు "షైనింగ్ స్టార్ అవార్డు" ను లికలెక్టర్, పోలవరం జిల్లా చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఆమె స్వగ్రామం వి.ఆర్ పురం మండలం, ధర్మతాళ్లగూడెం ఒక గిరిజన విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అందరికీ ఆదర్శనీయమని, కుటుంబ సభ్యులు బంధువులు ఆదివాసీ సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ మరియు రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి లాస్యప్రియ మాధురిని అభినందించి, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుమదం మాజీ ఎంపీటీసీ పెద్దిబోయిన బాబూరావు కన్నుమూత.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 21.** పాలకొల్లు నియోజక వర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం మాజీ ఎంపీటీసీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెద్దిబోయిన బాబు రావు ( 60 ) అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి కన్నుమూశారు. వైస్సార్సీపీ నాయకు లందరితోను ఎంతో సఖ్యంగా ఉండే బాబురావు గత వైసిపి ప్రభుత్వం హయాంలో పెనుమదం సొసైటీ చైర్మన్‌గా పనిచేసి రైతులకు సేవలందించారు. పెద్ది బోయిన బాబూరావు మృతి పట్ల పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ గుడాల గోపి పోడూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కొర్రపాటి వీరా స్వామి పెనుమదం పాలకొల్లు పోడూరు మండలం వైస్సార్సీపీ నాయకులు విచారం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పామిడి పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వర్ రెడ్డి తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పామిడి పట్టణంతో పాటు స్థానిక పార్టీ పరిస్థితులు, కార్యకర్తల చైతన్యం, ప్రజా సమస్యలు తదితర అంశాలపై జగన్మోహన్ రెడ్డి ఆరా తీసినట్లు నాగూరు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు నాగూరు ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు.


## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పార్టీ ఆఫీసులో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పామిడి సూరి. కలవడం జరిగినది





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** తాడేపల్లిలో ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలవడం జరిగినది, పామిడి,టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, పామిడి, సూరి వాల్మీకి, పట్టణ ఉపాధ్యక్షులు, తుల్లా భాయ్, సల్లుద్దీన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్, ఎర్ర గౌస్,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీసాల రామచంద్ర వాల్మీకి, డీలర్ రమణ వాల్మీకి, 13వ వార్డు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి, విభూది కాశీం, పామిడి వైఎస్ఆర్సిపి స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, జిలాన్, హరి మహారాజ్, సోషల్ మీడియా, ఉదయ్, వెంకటేష్ అలియాస్ కప్ప, వెంకీ, వైయస్సార్ కార్యకర్తలు ఈరోజు పార్టీ కార్యాలయంలో కలవడం జరిగింది,

## కోవిడ్ కేసుల నేపథ్యంలో డోన్ ఏరియా ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు



**డోన్(ప్రజాజ్యోతి)జూలై 21**రాష్ట్రంలో వైకోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా డోన్ ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశారు. కోవిడ్ లక్షణాలతో వచ్చే రోగులకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు ఈ వార్డును సిద్ధం చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, బెడ్లు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. కోవిడ్ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, జనసమ్మర్ధం ఉన్న ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రిని సంప్రదించాలని వైద్యులు సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ఆసుపత్రి యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని వైద్యులు తెలిపారు.

## మంత్రి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు




**ఆమదాలవలస:::** **ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిషరీస్ గ్రూప్ కు చెందిన అంపోలు అస్మిత ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 1000 మార్కులకు గాను 984 మార్కులు ఎం ఎల్ టి గ్రూప్ కు చెందిన ఎన్ . సోనియా 1000 గాను 968 మార్పులు సాధించి జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం శ్రీకాకుళంలోని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెడల్, చెక్కులను అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులు , అధ్యాపక ఇతర సిబ్బంది అభినందించారు.

# వరద నివారణ చర్యలపై అధికారుల సుదీర్ఘ చర్చ!..

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం!..**

**బాధితుల వివరాల జాబితా సిద్ధం చేయాలన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొర్ర నరేష్ కుమార్!..**

**తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం!..**





**వి.ఆర్.పురం,జులై21(ప్రజాజ్యోతి ప్రతినిధి)** రాబోవు వరద నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై, హెల్త్, ఎడ్యుకేషన్, త్రాగునీరు, ఫ్లడ్ షెల్టర్స్, తదితరులు అంశాలపై ప్రభుత్వ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.పి.పి. కారం లక్ష్మి, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, సూచించారు. మంగళవారం, తహసీల్దార్ సరస్వతి, ఆద్వర్యంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం, మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి.పి.కారం లక్ష్మి,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామని ఏలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.?విద్యుత్ సమస్యపై ఎం.పీ.టీ.సీ,పూనెం ప్రదీప్ కుమార్,ప్రశ్నలు సంధించారు. వరదల సమయంలో నిలిచిపోయే విద్యుత్ సరఫరాపై ఎం.పీ.టీసీ, విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు.గతంలో వరదలవల్ల ప్రజలు విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఈ సారి ముందస్తు చర్యలు చేపట్టి ఆసమస్య నుంచి శాశ్వత విముక్తి కలిగించాలని కోరారు.? విద్యుత్ శాఖ ఏ.ఈ,పై అధికారుల ఆదేశానుసారం ప్రతీ సమస్యకు పరిస్కారం చేస్తామని వివరించారు. రామవరం, కారం గుంపు,విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు అధికమించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**హెల్త్ వివరాలు!..**

వరదలు విషయంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్నీ జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని, అవసరమైన అన్ని మందులు ఉన్నాయని, గర్భిణీ స్త్రీలు విషయంలో పై అధికారుల సూచనలతో శురక్షిత ప్రాంతాలకు తలిస్తామని,అందుకుతగ్గ ఏర్పాట్లతో సిద్దంగా ఉన్నామని సూచించారు. పెద్దమట్టపల్లిలో డైలీ ఒపీ చూస్తున్నామని తెలిపారు.జీడిగుప్ప పి.హెచ్.సి,లో వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రేఖపల్లిలో యధావిధిగా సేవలు ఉన్నాయని, స్టాఫ్ అద్భుతమైన సేవలు చేస్తున్నారని, వరదలు సమయంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,వివరించారు.

**బాధితుల జాబితా చేయండి!..**


తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొర్ర నరేష్ కుమార్, మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో ఎంతమంది వరదబాధితులు ఉన్నారు,ఇంకా పునరావాస కేంద్రాలకు వెళ్లనివారు ఎంతమంది ఉన్నారో సమగ్రజాబితా (లిస్ట్) తయారు చేయాలని అధికారులకు సూచించారు.దీనివల్ల ఏ గ్రామానికి ఎంతమొత్తంలో మందులు,నిత్యావసర సరుకులు అవసరమో ఖచ్చితంగా తెలిసి సహాయం అందించడం సులువవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**నష్టపరిహారం బకాయిల చెల్లింపు!..**

గతవరదల్లో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు అందవలసిన నష్టపరిహారం మరో పదిరోజుల్లో నేరుగా వారిఖాతాల్లో జమకానుందని ప్రభుత్వం అధికారిక సమాచారం ఇచ్చిందని నరేష్ కుమార్ తెలిపారు.అలాగే,వరద సహాయక చర్యల్లో భాగస్వాములయ్యే పడవ యాజమాన్యాలకు ఇవ్వాల్సిన పాతబకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. బకాయిలు తొందరగా ఇస్తేనే ఆపద సమయంలో వారు మరింతగా సేవలందిస్తారని,అధికారులకు సహకరిస్తారని,ఈవిషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి బకాయిలు విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు.. ప్రజాప్రతినిధులు,ఎం.పి.పి కారం లక్ష్మి,జడ్పీ.టీ.సీ వాళ్ళ రంగారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ గొంది చంద్రయ్య, మాజీ జడ్పీ.టీ.సీ ముత్యాల రామారావు, బీరక సూర్య ప్రకాష్ రావు, రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, పంచాయతీ సెక్రటరీలు,వి.ఆర్.వో,లు,వివిధ పార్టీల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చేయి విరగొట్టిన శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యంపై, హెడ్మాస్టర్, పాఠశాల సిబ్బంది పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి







**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే శ్రీ నారాయణ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి**

**శ్రీ నారాయణ పాఠశాలనా..?సూపర్ మార్కెటా..?**

**బేతంచెర్ల: జూలై 21,(ప్రజా జ్యోతి)** స్థానిక బేతంచెర్ల పట్టణంలోని శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టరు సురేష్ బాబు, సిబ్బంది గత మూడు రోజుల కిందట విద్యార్థిని కాళ్ళ కింద వేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టిన శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల హెచ్ఎం సురేష్ బాబు పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన ఎంఈఓ వారి పైన చర్యలు తీసుకుంటామని హామీతో నిరసన కార్యక్రమం విరమించారని వారు తెలిపారు.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ బేతచర్ల పట్టణంలో శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేల రూపాయలు పీడిస్తూ వసూలు చేస్తూ దానికి బదులుగా విద్యార్థులను చిత్రహింసలు పెట్టి మానసిక ఆనందాన్ని పొందుతున్నారని వారు మండిపడ్డారు, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎలాంటి కారణం లేకుండా మానసిక ఆనందం కోసం హెడ్మాస్టర్ సురేష్ గారు పొత్తికడుపులో పిడిగుద్దులు గుద్దుతూ విద్యార్థిని కాలికిందవేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టి గాయపరిచారని వారు ఆవేదం వ్యక్తం చేశారు, తక్షణమే శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను, యూనిఫాం, పెన్నులు, షూ, టై, బెల్టు, బ్లేజర్, నాణ్యతలేని ఆహార పదార్థాలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలను కొనసాగిస్తున్నారని పూర్తిస్థాయి ఆధారాలతో ఎంఈఓ గారికి వారు చూపించారు వాటి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా వాటిపైన స్పందించిన ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీతో వారి నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు, వాటి పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే జిల్లా అధికారులు కలెక్టర్, డీఈవో దృష్టికి తీసుకువెళ్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కుల్లాయి, అస్లాం, అక్రమ్, హరి, ధనుష్, వెంకీ, మనోహర్, జస్వంత్, సుశీల్, మధు, ఖదీర్ భాష, శివ, గౌరీ ఉదయ్, కిరణ్, హమీద్, దేవరాజు తదితరులు వారు పాల్గొన్నారు..

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై,ఈనెల24న ముఖ్యమంత్రి పర్యటనకంటే ముందుగానే,స్పష్టమైన ప్రకటన చేయాలి!

**వి.ఆర్.పురం మండలంలోని, రామవరం,నిర్వాసితులను ఆర్డఆర్ జాబితా నుండి ఏకపక్షంగాఏలా తొలగిస్తారు?..**

**తక్షణమే ఉమ్మడి రీ-సర్వే' నిర్వహించి న్యాయం చేయాలి!..**

**కాంటూర్ నిబంధనలతో సంబంధం లేకుండా నిర్వాసిత గ్రామాలన్నింటికీ ఒకేసారి పునరావాసం కల్పించాలి!..**

**మండల పరిషత్ అధ్యక్షురాలు(ఎం.పి.పి) కారం లక్ష్మి,!..**

**ఆదివాసీ గిరిజన సంఘం నాయకుల!..**



**వి.ఆర్.పురం,జులై,21(ప్రజాజ్యోతిప్రతినిధి)**పోలవరం,బహుళార్థసాధక ప్రాజెక్టు కోసం,తమసమస్తాన్ని త్యాగం చేసిన నిర్వాసితులపట్ల ప్రభుత్వం,అధికారులు వ్యవహరిస్తున్నతీరు తీవ్రఅన్యాయంగాఉందని,వరరామచంద్రాపురం,మండలపరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి,అన్నారు.మంగళవారం ఆదివాసీ గిరిజనసంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్,కారం సుందరయ్య, పులి బొజ్జి,అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 24 తారీకన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పోలవరం జిల్లా,రంపచోడవరం ప్రాంతానికి వస్తున్న సందర్భంగా, నిర్వాసితుల సుదీర్ఘకాలసమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని,పరిష్కార మార్గాలు చూపాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు!..**

(1:రామవరం బాధితులకు తక్షణమే రీ-సర్వే,వి.ఆర్.పురం మండలం,రామవరం గ్రామానికి చెందిన104 గిరిజన, కుటుంబాలను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,ఏకపక్షంగా ఆర్డఆర్,ముంపు జాబితా నుండి తొలగించడం దారుణమని మండి పడ్డారు.భూసేకరణ చట్టం-2013 (యాక్టు 2013) మరియు గిరిజనహక్కులచట్టాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని, తక్షణమే రెవెన్యూ,పోలవరం అధికారులతో ఉమ్మడి రీ-సర్వే, నిర్వహించి, బాధితులందరి పేర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

(2:-భూములకు పరిహారం,41 కాంటూర్ సమస్యలు, చింతరేగుపల్లి రెవెన్యూ పరిధిలోని (41 కాంటూర్) సున్నం వారిగూడెం, పెద్ద మట్టపల్లి, గుర్రంపేట, ఉమ్మడివరం గ్రామాలకు చెందిన గిరిజనరైతుల సాగు భూములకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూములు కోల్పోతున్న ప్రతిగిరిజన రైతుకూ చట్టప్రకారం పరిహారం మరియు పునరావాసం అందించాలని సూచించారు.

(3:-కాంటూర్ నిబంధన ఎత్తివేసి41,45 కాంటూర్ల పేరుతో నిర్వాసితులను విడదీసి ముంపుపరిహారం అందించడం సరికాదని, కాంటూర్ వ్యత్యాసాలతో సంబంధం లేకుండా, ముంపునకు గురయ్యే అన్ని గ్రామాల ప్రజలకు ఒకే దఫాలో పూర్తిస్థాయి న్యాయం చేయాలని కోరారు.

(4:-పునరావాస కాలనీల్లో కనీస వసతులు,ఇప్పటికే ఏర్పాటు చేసిన నిర్వాసిత కాలనీల్లో తాగునీరు,విద్యుత్,రోడ్లు, ఉపాధి అవకాశాలు లేక బాధితులు అల్లాడుతున్నారని, కాలనీలలో ఉన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని గుర్తు చేశారు. తరతరాలుగా కంటికి రెప్పలా కాపాడుకున్న భూములను,అడవిని,ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తే? అధికారులు సర్వేల పేరుతో అన్యాయం చేయడం సహించరానిదని, ముఖ్యమంత్రి పర్యటనవేళ అధికారులు నిర్వాసితుల కన్నీళ్లను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈనెల 24 తారీకున ముఖ్యమంత్రి పర్యటన కంటే ముందుగానే మాసమస్యలపై స్పష్టమైనహామీ ఇవ్వాలని. లేనిపక్షంలో నిర్వాసితులందరినీ ఏకంచేసి పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమౌతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు.

# ప్రజా ఆస్తులకు ముప్పు.. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పేరుతో కొత్త దోపిడీ

## వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి

## డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి భరోసా కల్పించాలి ప్రజల ఆస్తుల భద్రతతో చెలగాటం ఆడొద్దు



**కాకినాడ:**రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ద్వారా రిజిస్ట్రేషన్ వ్యవస్థను దశలవారీగా ప్రైవేటుపరం చేసే ప్రయత్నం జరుగుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి ఆరోపించారు. ఈ నిర్ణయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్డౌన్ ఆందోళనకు ఆమె సంఘీభావం ప్రకటించారు.విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ వ్యవస్థతో ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం సాగిస్తున్న వేలాది మంది డాక్యుమెంట్ రైటర్లు, వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రస్తుతం డాక్యుమెంట్ రైటర్ల పెన్డౌన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా భూములు, ఇళ్లు, స్థలాల క్రయవిక్రయాలు నిలిచిపోయి కొనుగోలు దారులు, విక్రేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోవడంతో ప్రభుత్వానికి వచ్చే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలోని ఆదాయం కూడా తగ్గిపోతోందని పేర్కొన్నారు.ప్రజల భూములు, ఆస్తులకు సంబంధించిన అత్యంత కీలకమైన రిజిస్ట్రేషన్ వ్యవస్థను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా తప్పులు, అవకతవకలు లేదా మోసాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే జవాబుదారీతనం, చట్టబద్ధమైన బాధ్యత ప్రైవేటు ఉద్యోగులకు ఎలా ఉంటుందని నిలదీశారు. ఒకప్పుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజల భూములు పోతాయని తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు రిజిస్ట్రేషన్ వ్యవస్థనే ప్రైవేటు సంస్థల చేతుల్లోకి అప్పగించే విధానాన్ని ఎలా సమర్థించుకుంటారని ప్రశ్నించారు. అప్పట్లో ప్రజలను భయాందోళనలకు గురిచేసిన వారు, ఇప్పుడు అదే ప్రజల ఆస్తుల భద్రతపై ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు.పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు కూడా పనిచేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని నాగమణి విమర్శించారు. పాస్‌పోర్ట్ వ్యవస్థ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో, కఠినమైన భద్రతా ప్రమాణాలతో నడుస్తుందని, భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లను అదే విధంగా పోల్చడం సరైనది కాదన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే పలు ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరిస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వం, ఇప్పుడు రిజిస్ట్రేషన్ శాఖను కూడా అదే దారిలో నడిపించాలని చూస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రైవేటు సంస్థలకు అవకాశాలు కల్పించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు.డాక్యుమెంట్ రైటర్లతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల భద్రత, వేలాది కుటుంబాల ఉపాధి, ప్రభుత్వ ఆదాయం వంటి కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు.

# హోం మంత్రి అనితపై వ్యాఖ్యలు





**: అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం!**

**కాకినాడ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ శ్రేణుల ఉగ్రరూపం.. బహిరంగ క్షమాపణకు డిమాండ్**

**(కాకినాడ, జూలై 21:)(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మంగళవారం కాకినాడ జిల్లా కేంద్రంలో ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను రోడ్డుపై దగ్ధం చేసి పెద్ద పెట్టున నిరసన తెలిపారు. హోం మంత్రికి, మహిళా లోకానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునేది లేదంటూ ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

**మహిళా మంత్రిని అవమానించడం సమంజసం కాదు పసుపులేటి మాదిగ చిన్నబాబు**

ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ జిల్లా ఇన్‌చార్జి పసుపులేటి చిన్నబాబు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హోం మంత్రి వంగలపూడి అనితను ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణంగా ఉన్నాయని, అవి మొత్తం మహిళా సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై అధికార పార్టీని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి ఖచ్చితంగా ఉంటుందని, అయితే ఒక మహిళా మంత్రిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతి కాదన్నారు.

**జగన్ జోక్యం చేసుకోవాలి.. లేదంటే తగిన బుద్ధి చెబుతాం!**

అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, హోం మంత్రి అనితకు, మాదిగ జాతికి, రాష్ట్ర మహిళా లోకానికి బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని చిన్నబాబు మాదిగ డిమాండ్ చేశారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు. అంబటి రాంబాబు చేత క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత జగన్‌పై ఉందన్నారు. ఒకవేళ క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో వైకాపా నాయకులకు మాదిగ ప్రజలు, మహిళా సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కాకినాడలో జరిగిన ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలకు చెందిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంబటి రాంబాబు వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి సత్తిబాబు మాదిగ,అనంతవరపు రాజు మాదిగ,పలివెల నవీన్ మాదిగ,తుమ్మలపల్లి సంతోష్ కుమార్ మాదిగ,కింతాడ సత్తిబాబు మాదిగ,మండే డేవిడ్‌రాజు మాదిగ,మోర్త కృపారావు మాదిగ,వేమగిరి రవి మాదిగ,తో పాటు పలువురు అనుబంధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు






**డా. కే రాఘవేంద్ర చౌదరి**

**ప్రత్యామ్నాయ పంటల సాగుపై శాస్త్రవేత్తల సూచనలు**

**ఎమ్మిగనూరు, జూలై 21 (ప్రజా జ్యోతి):** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతుల అభిప్రాయాల సేకరణతో పాటు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై ఎరువుర్తి మండలంలోని ఎరువుర్తి, రామన్నకోట గ్రామాల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ జిల్లా వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్తలు డా. వెంకట్ కుమార్, డా. వెంకటేష్, డా. సుప్రియా, డా. లక్ష్మణ్, జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. బాలాజీ నాయక్, జిల్లా ఉద్యానాధికారి కృష్ణారెడ్డి, కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి తదితరులు రైతులతో సమావేశమై ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల అవసరం, ప్రభుత్వ సహాయంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.డా. వెంకట్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కూడా ఎల్‌నినో ప్రభావం కొనసాగే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. చెక్‌డ్యాంలు, ఫార్మ్ పాండ్లు, మల్చింగ్ వంటి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐసీఏఆర్-నార్మ్ ఆధ్వర్యంలోని పథకాల ద్వారా సహాయం అందించే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ పంటలుగా కొర్రలు, సజ్జలు, జొన్నలు, ఉలవలు, మినుములు, పెసర్లు, ఆముదం సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (టీవీజూ) పథకాల ద్వారా అర్హులైన రైతులకు విత్తనాలు అందజేస్తామని వెల్లడించారు.రామన్నకోట ప్రాంతంలో ఉల్లి సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నందున బెంగళూరులోని భారత ఉద్యాన పరిశోధన సంస్థ నుంచి నాణ్యమైన ఉల్లి విత్తనాలు తెప్పించి ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఉసిరి, సీతాఫలం, అంజీర్ వంటి డ్రైల్యాండ్ హార్టికల్చర్ పంటల సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కంది, ఆముదం, జొన్న, సజ్జ, కొర్ర పంటల విత్తన సమయాలు, అధిక దిగుబడి రకాలపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు.డిప్యూటీ డైరెక్టర్ కె. బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఆత్మ పథకం ద్వారా శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శనలు, కిసాన్ మేళాల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరవేస్తున్నామని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్-నార్మ్ శాస్త్రవేత్తలు రైతుల అభిప్రాయాలను నమోదు చేసి, భవిష్యత్ పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో వాటిని వినియోగిస్తామని తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.

ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలుర హాస్టల్ విద్యార్థులకు అవసరమైన వసతి సామగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు,స్పోర్ట్స్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించి మినిస్ట్రీ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పాతపట్నం సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలురు హాస్టల్‌లోని విద్యార్థులకు అవసరమైన సామగ్రిని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, స్పోర్ట్స్ డ్రెస్సులు, స్పోర్ట్స్ షూస్, స్పెక్టర్స్, ప్లేట్లు, కటోరాలు, గ్లాసులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, హాస్టల్ వార్డెన్, సామాజిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె, జూలై 21 ప్రజాజ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేడు బనగానపల్లెలోని మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై మంత్రి స్పందించిన తీరుకు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బిల్లకోట రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా.






కబ్జాకు గురైన భూమిని నిరుపేద రైతులకు పంపిణీ చేయాలి తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్. అనంతగిరి మండలం. జూలై 21. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట గ్రామపంచాయతీ పరిధి బిల్లా కోట రెవెన్యూ. సర్వే నంబరు 1. లో ఉన్న భూమి ఇటీవల కాలంలో నిర్వహించిన రీ సర్వేలో వేద ప్రైవేట్ లిమిటెడ్ లేఔట్ సంస్థ యాజమాన్యం ఆధీనంలో కొంత ప్రభుత్వ భూమి ఉన్నట్లు రీ సర్వేలో స్పష్టమైందని గుమ్మ కోట పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు సుర్రా వెంకటేష్. తదితరులు మంగళవారం నాడు విలేకరులకు తెలిపారు. వెంకటేష్ మాట్లాడుతూ వేద ప్రైవేట్ లిమిటెడ్ లేఅవుట్ సంస్థ ఆధీనంలో భూమి ఉండటం కాదు ఏకంగా కబ్జా జరిగిందని కబ్జాకు గురైన భూమిని అధికారులు స్వాధీనపరచుకొని నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గుమ్మకోట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురై ఉన్నాయని వాటిని గుర్తించి అనంతగిరి మండల రెవెన్యూ అధికారికి త్వరలో నివేదిక సమర్పిస్తామని వెంకటేష్ తెలిపారు.

## శ్రీశైలంలో మేకలబండ ఎస్టీ స్కూల్ వెనుక నిలిచిన మురుగునీరు

చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి



**శ్రీశైలం, జూలై, 21,ప్రజాజ్యోతి శ్రీశైలం, :** మేకలబండ ఎస్టీ స్కూల్ పరిధిలోని పాఠశాల వెనుక భాగంలో మురుగునీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిల్వ ఉన్న మురుగునీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాఠశాలలో చదువుతున్న చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల ఆవరణ వెనుక నిలిచిన మురుగునీటిని వెంటనే తొలగించి, శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, మురుగునీటిని తొలగించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు

## నూనెపల్లె దళిత వాడలో రైల్వే గేట్ ప్రక్కన 15ఇండ్లను కూల్చివేయడం దారుణం

**నంద్యాల నూనెపల్లి =21 ప్రజాజ్యోతి** నూనెపల్లి దళితవాడలో రైల్వే గేట్ పక్కన 15 ఇండ్లను ఎటువంటి సమయము ఇవ్వకుండా కూల్చివేయడం దారుణము దీనికి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శబరి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ న్యాయ శాఖ మంత్రి షారుఖ్ నైతిక బాధ్యత వహించి వారికి వెంటనే నూనెపల్లి మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రితో చర్చించి ఒక ఎకరా స్థలము తీసుకొని సంవత్సరానికి ?1000 లీజు ప్రకారము 33 సంవత్సరాలకు ఇవ్వాలని కట్టుకొనుటకు ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను మీరు టిడిపి ఆఫీసు కు తీసుకున్నట్లు వారికి కూడా వెంటనే తీసుకొని రెండు సెంట్లు ప్రకారము అందరికీ ఇవ్వాలి దళితుల కోసమే మా ప్రభుత్వాము అని తెలియజేస్తూ దళితులు నివసించే ఇందిరానగర్ నూనె పల్లె



రైల్వే గేటు పక్కన సంవత్సరాల తరబడి ఉన్న వాళ్లను అభివృద్ధి పేరుతో తొలగించడం దుర్మార్గమైన విషయము ప్రస్తుతం వారు ఇండ్లు లేక రోడ్డుపైన పడి ఉన్నారు బాడుగకు అడిగిన ఎక్కువ బాడుగ తీసుకుంటారు ఇతర ప్రాంతాల్లో దళితులకు ఇండ్లు ఇవ్వరు కావున ప్రభుత్వం తరపున మంత్రి వెంటనే వారికి నివాసం కల్పించాలి అభివృద్ధి అంటే పేద ప్రజలకు నాలుగు వేళ్ళు నోట్లో ముద్దబోయే విధంగా ఉండాలి అలాగే నివసించడానికి ఇండ్లు విద్య వైద్యం కట్టుకోవడానికి బట్ట ఉండాలి అప్పుడే అభివృద్ధి పేదలను అభివృద్ధి చేసిన వారు అవుతారు ప్రభుత్వాలు మారిన పేద దళితుల తలరాతలు మారవు అనడానికి ప్రత్యక్ష నిదర్శనంగా కనబడుతుంది కావున మంత్రిగారు ఎంపీ వెంటనే వారికి మార్కెట్ యార్డ్ లో ఇండ్లు నిర్మించి వాళ్ళని డిమాండ్ చేస్తున్నాను మస్తాన్వలి సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఆవాజ్ జిల్లా గౌరవాధ్యక్షులు నంద్యాల

## వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి

-- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు



**కూనవరం జులై 21 ప్రజా జ్యోతి** కూనవరం వరదల నేపథ్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది వరదల కారణంగా మండలంలోని పలు గ్రామాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.వరదల సమయంలో రహదారులు తెగిపోవడం, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడం, రాకపోకలు స్తంభించడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పలుమార్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. ఇప్పటికే ముగ్గురు కలెక్టర్లు మారినా ప్రజల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత రహదారుల నిర్మాణం, విద్యుత్ వ్యవస్థ బలోపేతం, వరద నష్టపరిహారం చెల్లింపు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.అలాగే చిన్నఆర్కూర్ నుండి బొజ్జరాయి గూడెం వరకు ఆర్ అండ్ బీ రోడ్డు మీదుగా విద్యుత్ అందించాలని అన్నారు. అలాగే బురదగూడెం నుండి తుమ్మల వరకు రహదారి నిర్మించాలని అన్నారు.వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వరద కష్టాల్లో ప్రజలు!.. పత్తాలేని అధికారులు!..

**సమగ్ర సమీక్షలో ఎం.పీ.టీ.సీ పూనెం ప్రదీప్ కుమార్!..**



**వి.ఆర్.పురం,జూలై 21( ?ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరదలతో గిరిజన ప్రాంత ప్రజలు విలవిలలాడుతుంటే, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారాని? రేఖపల్లిలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వరదసమీక్షాసమావేశంలో ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. మంగళవారం,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల దృష్ట్యా ప్రజలుఅనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రాథమిక వైద్యం కూడా అందక రోగులు అవస్థలు పడుతున్నారని అధికారులను తీవ్రస్థాయిలో నిలదీశారు. పెద్దమట్టపల్లి, సెంటర్‌లోవెంటనే డాక్టర్‌ను నియమించాలి వరద ప్రభావిత ప్రాంతమైన పెద్దమట్టపల్లి సెంటర్‌లో ప్రజలు అత్యవసర వైద్యంకోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇక్కడ ప్రత్యేకంగా ఒక డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.సోములగూడెం గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున, అక్కడా తక్షణమే మరో డాక్టర్‌ను కేటాయించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా పట్టుబట్టారు.?వరద సమయంలో గంటలతరబడి విద్యుత్ కోతలు విధించడంవల్ల ప్రజలుచీకట్లో మగ్గుతున్నారని, ఈ పరిస్థితుల్లో పాములు, కీటకాల బారినపడే ప్రమాదం ఉందని మండిపడ్డారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.?గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు.ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బాధితులతో కలిసిఆందోళన బాట పడతామని అధికారులకు వివరించారు. సమావేశంలో అధికారుల మౌనం,నిర్లక్ష్య ధోరణిపై ఆయన తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి,తహసీల్దార్ సరస్వతి,వివిధ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అగ్రి దాడులు

: 'హనుమాన్ ట్రేడర్స్' బండారం బట్టబయలు!

ప్రజా జ్యోతి' కథనంతో కదిలిన యంత్రాంగం.. నిబంధనల ఉల్లంఘనలపై ఏడీఏ స్వాతి సీరియస్.. షోకాజ్ నోటీసులు జారీ!





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పురుగుమందుల వ్యాపారుల అక్రమ దందాలపై వ్యవసాయ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలను తుంగలో తొక్కి గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యాపారాలపై మంగళవారం పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి జోగురాజు, కె.వి.వి. సత్యనారాయణల బృందం గొల్లప్రోలు గ్రామంలోని 'శ్రీ హనుమాన్ ట్రేడర్స్' సహా పలు దుకాణాలపై హఠాత్తుగా మెరుపు దాడులు నిర్వహించారు. ప్రముఖ దినపత్రిక 'ప్రజా జ్యోతి'లో వచ్చిన సంచలన కథనం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగారు.అధికారులు హనుమాన్ ట్రేడర్స్‌లో నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు పైకి అంతా సవ్యంగానే ఉన్నట్లు కనిపించినప్పటికీ, అసలు గుట్టు విక్రయాల రికార్డుల్లో బయటపడింది. నిబంధనల ప్రకారం పరిమిత సంఖ్యలోనే మందులు అమ్మాల్సి ఉండగా, ఈ దుకాణంలో ఒక్క రైతు పేరు మీదనే ఊహించని స్థాయిలో, భారీ మొత్తంలో పురుగుమందుల నిల్వలను విక్రయించినట్లు రికార్డుల్లో తేలింది. ఒకే వ్యక్తికి అంత పెద్ద మొత్తంలో మందులు ఎందుకు అమ్మారు? దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే కోణంలో అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమాలకు పాల్పడినందుకు గానూ సదరు దుకాణ యజమానికి అధికారులు అక్కడికక్కడే తీవ్రమైన షోకాజ్ నోటీసు జారీ చేశారు. సదరు విక్రయాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని, కొనుగోలు చేసిన సదరు అనుమానాస్పద రైతు వివరాలను, ఆయన ఆధార్ నెంబర్‌తో సహా తక్షణమే సమర్పించాలని, లేనిచో దుకాణ లైసెన్స్ రద్దు చేస్తామని తీవ్రంగా ఆదేశించారు.

**పేరాకాట్' అమ్మితే జైలుకే ఏడీఏ స్వాతి భీకర హెచ్చరిక!**

ఈ తనిఖీల సందర్భంగా ఏడీఏ పి. స్వాతి మాట్లాడుతూ వ్యాపారులకు సింహస్వప్నం లాంటి హెచ్చరికలు జారీ చేశారు ప్రభుత్వం కఠినంగా నిషేధించిన అత్యంత ప్రమాదకరమైన గడ్డి మందు 'పేరాకాట్' లాంటి రసాయనాలను లాభాల కోసం ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అటువంటి వారిపై క్రిమిసంహారక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినమైన జైలు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు మీరితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, దుకాణాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. రైతులు కూడా తమ ప్రాణాలకు, పంటలకు ముప్పు తెచ్చుకోకుండా, కేవలం గుర్తింపు పొందిన అధికారిక దుకాణాల్లోనే మందులు కొనాలని, విధిగా పక్కా రశీదులు తీసుకోవాలని సూచించారు. అధికారులు జరిపిన ఈ ఆకస్మిక తనిఖీలతో నియోజకవర్గంలోని అక్రమ పురుగుమందుల వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమం

**మధుమణి నర్సింగ్ హోంలో 50 లక్షల విలువైన ఉచిత శస్త్రచికిత్సల శిబిరం ప్రారంభించిన మంత్రి ఫరూక్,నంద్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో 100 కుటుంబాలకు ఉచిత ఆపరేషన్లు,**



**నంద్యాల జులై 21 ప్రజాజ్యోతి** బంగారు కుటుంబాల సాధికారత మరియు పేదరిక నిర్మూలనే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 (పీ4) కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలో మరో బృహత్తర కార్యక్రమానికి ముందడుగు పడింది. నంద్యాలలోని మధుమణి నర్సింగ్ హోమ్, మధుమణి చారిటబుల్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన 36వ చెవి, ముక్కు, గొంతు (ఈ.ఎన్.టి ) వ్యాధుల ఉచిత శస్త్రచికిత్స శిబిరం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సేవా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ వైద్యానికి దూరమవుతున్న కుటుంబాలను ఆదుకోవడమే పి4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ శిబిరంలో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో 100 మంది రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) నిర్వహించడం అభినందనీయమని, ఈ బృహత్తర కార్యక్రమంతో నంద్యాల జిల్లా సరికొత్త రికార్డు సృష్టించిందని తెలిపారు. ఈ ఉచిత శస్త్రచికిత్స శిబిరం 26-07-2026 వరకు మధుమణి నర్సింగ్ హోంలో నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద ప్రజలు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని సామాన్యుడికి సైతం అందుబాటు ధరల్లో అందించాలనే ఆశయంతో తాము ఈ ఆసుపత్రిని నడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పమైన పి4 ఆశయాలకు అనుగుణంగా, పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ శిబిరంలో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో 100 మంది రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) నిర్వహించడం జరుగుతుందని, నంద్యాల జిల్లాలో ఈ స్థాయిలో సేవలు అందించడం ఒక రికార్డు అని అన్నారు తమ పిలుపును అందుకుని పేదలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన వైద్య బృందానికి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్ గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవి కృష్ణ పి4 నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

## తాడేపల్లిలో మాజీ ముఖ్య మంత్రి వై ఎస్సార్సీపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నివాస మందు మర్యాదపూర్వకంగా కలసిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :జులై,=21** ప్రజాజ్యోతి తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పై,ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి స్వయంగా అడిగి తెలుసుకొన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన ముదునూరి మురళీకృష్ణరాజు



**కాకినాడ జిల్లా జూలై 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, రానున్న కార్యక్రమాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది.నరసాపురం పార్లమెంటులో పార్టీ శ్రేణుల సమన్వయం,ప్రజా సమస్యలపై పోరాటానికి సంబంధించి పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## కాశి నాయన నామస్మరణ ఆరాధన మహోత్సవాలు...



కూర్చుని దీవిస్తున్న కాశినాయన చిత్రపటం..

**చాగలమర్రి , జూలై 21 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఈనెల 22 తేదీ బుధవారం నుంచి 29 వరకు జ్యోతి మండలం తో పాటు చాగల మర్రి మండల పరిధిలోని భైరవ గుండాల ఆలయాలలో కాశి నాయన నామస్మరణ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలియజేశారు. రోజువారి పూజ కార్యక్రమాలలో భాగంగా ఏక నామం, ఓం కాశి నాయన, శ్రీ కాశి నాయన, జయ జయ కాశి నాయన పూర్ణహుతి తదితర కార్యక్రమా లు వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 24 గంటలు భక్తులు నామస్మరణ చేస్తారన్నారు. పలు జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి ఆరాధన మహోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. భజన బృందాలతో కాశినాయన నామం పలికి ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి భజన బృందాలతో కాశి నాయన ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 28న గొప్ప మంగళ వాయిద్యాలతో వాత్సాయన ఉత్సవం జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. చివరి రోజున 29వ తేదీ పూర్ణహుతి అనంతరం హాజరైన భక్తులకు భజన బృందాలకు సన్మాన కార్యక్రమాలు తీర్థప్రసాదాలు ప్రసాదిస్తారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గూడ్స్ వెహికల్ లో ఘాట్ రోడ్డు లో ప్రయాణాలు నిషేధం.

చింతూరు ఎస్సై సంతోష్ కుమార్



**చింతూరు జూలై 21** ప్రజాజ్యోతి గూడ్స్ వెహికల్ లో ఘాట్ రోడ్లోను, మామూలు రోడ్లలోనూ ప్రయాణాలు నిషేధమని, అలా ప్రయాణిస్తే కేసులు తప్పవని చింతూరు ఎస్ఐ పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ,చింతూరు ఏ ఎస్ పి హేమంత్ , సి ఐ గోపాలకృష్ణ వారి ఆదేశాల మేరకు కూలీలు గాని, విహారయాత్రలకు వచ్చేవారు గానీ గూడ్స్ వెహికల్ లో ప్రయాణించిన వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు . చింతూరు నుండి మారేడుమిల్లి వెళ్ళు ఘాటి రోడ్లో ఎట్టి పరిస్థితుల్లో గూడ్స్ వెహికల్ లో మనుషుల్ని ఎక్కి ప్రయాణించవద్దని తెలియజేశారు ., గత రెండు నెలల్లో చింతూరు ఘాట్ రోడ్ లో వివిధ ప్రాంతాలలో గూడ్స్ వెహికల్ ప్రమాదాలు సంభవించినాయని అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు మరణించడం జరిగిందని తెలిపారు .ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని తెలిపారు.

# విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి





**-- ఎమ్మెల్యే ఎంజీఆర్.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి క్రీడలే బలమైన పునాది ఎమ్మెల్యే అమరావతి ఛాంపియన్‌షిప్ కప్--2026 నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**గ్రామీణ క్రీడా ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే ఎంజీఆర్**

పాతపట్నం నియోజకవర్గ స్థాయి "అమరావతి ఛాంపియన్‌షిప్ కప్--2026" క్రీడా పోటీలను పాతపట్నం మండలం కొరసవాడ జెడ్ పి హెచ్ లో ప్రారంభించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ .విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం వంటి విలువలు క్రీడల ద్వారానే అలవడతాయని అన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు.రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి ఆలోచనల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతేనని,గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి మరింత ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, నాయకులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)



**నంద్యాల:బేతంచర్ల, జూలై, 21** ప్రజాజ్యోతి విద్యార్థిని చేయి విరగొట్టిన శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యంపై, హెడ్మాస్టర్, పాఠశాల సిబ్బంది పై క్రిమినల్ కేసు నమోదు చేయాలిబిబిఎఐయస్ ఎఫ్ బిఎఐవై ఎఫ్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే శ్రీ నారాయణ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

**శ్రీ నారాయణ పాఠశాలనా..?సూపర్ మార్కెటా..?**

స్థానిక బేతంచెర్ల పట్టణంలోని శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టరు సురేష్ బాబు, సిబ్బంది గత మూడు రోజుల కిందట విద్యార్థిని కాళ్ళ కింద వేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టిన శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల హెచ్ఎం సురేష్ బాబు పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎఐయస్ ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన ఎంఈఓ వారి పైన చర్యలు తీసుకుంటామని హామీతో నిరసన కార్యక్రమం విరమించారని వారు తెలిపారు..ఈ సందర్భంగా ఎఐయస్ ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ బేతచర్ల పట్టణంలో శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేల రూపాయలు పీడిస్తూ వసూలు చేస్తూ దానికి బదులుగా విద్యార్థులను చిత్రహింసలు పెట్టి మానసిక ఆనందాన్ని పొందుతున్నారని వారు మండిపడ్డారు, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎలాంటి కారణం లేకుండా మానసిక ఆనందం కోసం హెడ్మాస్టర్ సురేష్ పొత్తికడుపులో పిడిగుద్దులు గుద్దుతూ విద్యార్థిని కాలికిందవేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టి గాయపరిచారని వారు ఆవేదం వ్యక్తం చేశారు, తక్షణమే శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను, యూనిఫాం, పెన్నులు, షూ, టై, బెల్టు, బ్లేజర్, నాణ్యతలేని ఆహార పదార్థాలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలను కొనసాగిస్తున్నారని పూర్తిస్థాయి ఆధారాలతో ఎంఈఓ గారికి వారు చూపించారు వాటి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా వాటిపైన స్పందించిన ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీతో వారి నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు, వాటి పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే జిల్లా అధికారులు కలెక్టర్, డీఈవో దృష్టికి తీసుకువెళ్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐయస్ ఎఫ్ నాయకులు కుల్లాయి, అస్లాం, అక్రమ్, హరి, ధనుష్, వెంకీ, మనోహర్, జస్వంత్, సుశీల్, మధు, ఖదీర్ భాష, శివ, గౌరీ ఉదయ్, కిరణ్, హమీద్, దేవరాజు తదితరులు వారు పాల్గొన్నారు..

# మెరిసిన సైనిక్ స్టార్స్

ఇంటర్ లో రాణించిన విద్యార్థులకు అవార్డులు
కలెక్టర్ చేతులు మీదగా 20వేల రూపాయలు తోపాటు ప్రశంస పత్రం
అనంతరం కలెక్టర్ తో కలిసి భోజనం
విద్యార్థులును అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





**కూనవరం జులై 21 ప్రజా జ్యోతి** ఇంటర్ లో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థినిలకు సైనిక్ స్టార్ అవార్డు వరించింది రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ అవార్డులో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివిన షేక్ యశ్విన్ జక్కుల సౌమ్య విద్యార్థినిలకు కోతుల గుట్టలో నీ ఏపీఆర్ పాఠశాలలో చదివిన బండారు వర్షిత కు ఈ వార్డు వరించింది మంగళవారం రంపచోడవరంలో కలెక్టర్ కె దినేష్ కుమార్ చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు వీరికి 20వేల రూపాయలతో పాటు ప్రశంస పత్రం అందజేశారు అవార్డు ల అనంతరం జిల్లాలో అవార్డులు అందుకున్న 17 మందితో కలిసి కలెక్టర్ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భోజనం చేశారు

**నిరుపేద కుటుంబం నుండి.....**

మండలంలోని పోచవరం కాలనీకి చెందిన షేక్ యశ్విన్ నిరుపేద కుటుంబంలో పుట్టిన చదువులో మాత్రం ఏ మాత్రం తీసిపోలేదు చదువులో రాణించడానికి పేదరికం ఏమాత్రం అడ్డు రాదని యస్విన్ నిరూపించింది మొదటినుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇంటర్ సైతం కూనవరం మండలంలోని టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివింది తండ్రి రసూల్ తల్లి బీబీ జానీ గురువుల ప్రోత్సాహంతో తాను ఈ మార్కులు సాధించానని భవిష్యత్తులో చదువులో రాణించి మంచి ఉద్యోగం కలెక్టర్ చేతులు మీదగా అవార్డు తీసుకోవటమే కాకుండా ఆయనతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపింది

## యువతను తప్పుదోవ పట్టిస్తు బస్టాండ్ ఆవరణంలో ఉన్న చైనీ చైనీ పోస్టర్ను తీసివేయాలి

**బనగానపల్లె :జులై=21** ప్రజాజ్యోతి ఎర్రగుడి, పలుకూరు గ్రామాలకు ప్యాసింజర్ సర్వీస్ బస్సులు నడపాలి ఎఐయస్ ఎఫ్ , సిపి ఐ ఆధ్వర్యంలో బనగానపల్లె ఆర్టిసి డిపో మేనేజర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎఐయస్ ఎఫ్ సిపిఐ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి స్థానిక బనగానపల్లె పట్టణంలో బనగానపల్లె ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో ఉన్న చైనీ చైనీ పోస్టర్ను తీసివేయాలని చైనీ చైనీ దానివల్ల యువత మత్తుకు బానిసై జీవితాలు నాశనం అవుతాయి కాబట్టి తక్షణమే చైనీ చైనీ పోస్టర్ను తీసివేయాలని అలాగే ఎర్రగుడి పలుకూరు గ్రామాలకు ప్యాసింజర్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని ప్యాసింజర్ బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని గ్రామాల నుండి చదువుకోవడానికి పట్టణాలకు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొంటున్నారు కావున తక్షణమే చైనీ చైనీ పోస్టర్ రిమూవ్ చేసి ఎర్రగుడి పలుకూరు గ్రామాల కు ప్యాసింజర్ బస్సులు నడపాలని కోరడమైనది లేనిపక్షంలో విద్యార్థిని విద్యార్థులను బనగానపల్లె ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల అధ్యక్షుడు మతేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





## నంద్యాల జిల్లా పోలీసు సిబ్బందికి పై ప్రత్యేక శిక్షణ....







నంద్యాల :జూలై = 21 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, ఐపీయస్ గారి ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎస్. ఖాదర్ భాషా గారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బందికి పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి.ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవస్థ వినియోగం, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియలో డిజిటల్ విధానాల అమలు, డేటా నమోదు, సమాచార నిర్వహణ తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.జిల్లా పోలీసు శాఖలో సేవల నాణ్యతను మెరుగుపరచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శకమైన సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సంబంధిత అధికారులు, శిక్షకులు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా విద్వత్ ఐఐటిడనీట్ అకాడమీ ఫ్రెషర్స్ డే వేడుకలు




శ్రీకాకుళం::: ప్రజా జ్యోతిస్థానిక శాంతి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో విద్వత్ ఐఐటిడనీట్ అకాడమీ ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నూతనంగా చేరిన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన "ఫ్రెషర్స్ ఫెస్ట్" వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్వత్ మేనేజ్మెంట్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు జ్ఞాపికలను అందించి సుహృద్భావ వాతావరణంలో ఈ వేడుకను ముగించారు. ఈ కార్యక్రమంలో విద్వత్ ఐఐటి ఓ నీట్ అకాడమీ మేనేజ్మెంట్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ)లు వినతి



బనగానపల్లె :జులై=21ప్రజాజ్యోతి మంగ్లవారం బనగానపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్లు (సి ఐ)మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించిన ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన దాదాపు 30 మంది సిఐలుజీవో నెంబర్ 103 ను రద్దు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందించిన సిఐలు పాత సీనియారిటీ విధానంలోనే తమకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పించాలని కోరిన సిఐలు పోలీస్ అధికారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి

## సంపూర్ణ హక్కులతో స్థలానికి సేం తలారి శ్రీనివాసులు



నంద్యాల శిరివెళ్ల:జులై=21 ప్రజాజ్యోతి సిరివెళ్ల మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో తమ పూర్వీకుల హయాం నుండి నివసిస్తున్న మా ఇంటికి సంపూర్ణ హక్కులతో తన ఇంటికి స్థలానికి సేఫ్టీగా బందలు పాతుకున్నా నని నంద్యాల తలారి శ్రీనివాసులు విలేకరులతో పేర్కొన్నారు. కొందరికి ఇతర ప్రాంతాల్లో దారులు ఇల్లు ఉన్నప్పటికీ అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఇంటికి రాకపోకలు నిలిపివేసి నట్లు అధికారులకు తెలియజేశారని అన్నారు.. అయితే తమ తాత ముత్తాతల హయాము నుండి సంపూర్ణ రిజిస్టర్ దస్తావేజులు దిశలు రాకపోకల రస్తా వేజులు కలిగి ఉన్నట్లు తలారి శ్రీనివాసులు పేర్కొన్నారు.. అనవసర మైన ఆరోపణలు చేసిన వారు ఎటువంటి ఆధారాలు గాని దస్తావేజులు గాని ఉంటే అధికారులకు నిరభ్యంతరంగా తెలియజేయవచ్చునని శ్రీనివాసులు పేర్కొన్నారు.. ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసినవారు రాస్తా ఉన్నచోట ఇల్లు కట్టుకొని మా సొంత స్థలంలో రస్తా ఉందని కందూరు నాగేశ్వరరావు, కందూరు ఎరుకలి శెట్టి అనడం సమంజసం కాదని తలారి శ్రీనివాసులు పలికారు.

# తడి, పొడి చెత్త సేకరణ రిక్షాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### --ఏలేశ్వరం మండలంలోని పంచాయతీలకు 22 రిక్షాలు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

### --ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో కార్యక్రమం

కాకినాడ జిల్లా జూలై 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా తడి,పొడి చెత్త సేకరణ రిక్షాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు 22 చెత్త సేకరణ రిక్షాలను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ఆయా పంచాయతీ ప్రతినిధులకు అందజేశారు.ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను పరిశు భ్రంగా ఉంచవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె కీర్తి,ఎంపీడీవో రామరాజు వర్మ,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఏలేశ్వరం పట్టణ నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపీ, రూరల్ నాయకులు పసల సూరిబాబు,సూతి బూరయ్య,బస్వా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకరావు,అలర్థ రాజు, వణం మంగ,బ్యాంకు రాజు,సూకతాటి ఈశ్వరుడు,చిక్కాల లక్ష్మణరావు,జిగటాపు సూరిబాబు,బుద్ద ఈశ్వరరావు,గంగిరెడ్ల మణికంఠ,మాగాపు వీరబాబు,పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

బిసి రాజారెడ్డి

బనగానపల్లె :జులై=21 ప్రజాజ్యోతి తండ్రి కీ.శే. బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ 32 ఏళ్లుగా కొనసాగుతున్న దుస్తుల పంపిణీ కార్యక్రమం 300 మంది ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా రెడీమేడ్ దుస్తులు అందజేసిన బిసి రాజారెడ్డి సొంత నిధులు రూ.1.50 లక్షలు విలువ చేసే దుస్తులు అందజేత విద్యార్థులకు చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితీ సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. తన తండ్రి కీ.శే. బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం ప్రతియేటా పేద విద్యార్థిని, విద్యార్థులకు బిసి రాజారెడ్డి సొంత నిధులతో ఉచితంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా బనగానపల్లె పట్టణం ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 300 మంది ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా రెడీమేడ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... 32 ఏళ్ల నుంచి ప్రతియేటా 300 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 32 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇవాళ 300 మంది ముస్లిం మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు రూ.1.50 లక్షల విలువచేసే రెడీమేడ్ దుస్తులను అందజేశామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గారాబంగా పెంచడం తప్పులేదని కానీ వారికి చిన్నప్పటి నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలన్నారు. పెద్దలపట్ల గౌరవంగా మెలిగేలా చూడాలన్నారు. చిన్నపిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెంచితే వారు మంచి విద్యాబుద్దులు నేర్చుకొని ప్రయోజకులుగా ఎదుగుతారన్నారు. ప్రతి ఒక్కరి లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి వారిలో ఆ నైపుణ్యం వెలికి తీసేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కు చదువుతో పాటు లోకజ్ఞానం కూడా ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ మజీద్, మహబూబ్ బాషా, నౌషాద్ బేగం, ఇస్మాయిల్, సుభాని, ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ అధినేత మహబూబ్ బాష, విజయ క్లాత్ స్టోర్ రాము, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్, హుస్సేన్, ఎలక్ట్రికల్ షబ్బీర్, అహమ్మద్ హుస్సేన్, భావసుఖ్యల సహకార సంఘం అధ్యక్షులు టిప్ టాప్ కలాం, విష్ణువర్ధన్ రెడ్డి, బొబ్బల లక్ష్మిరెడ్డి, హాజీ, సద్దాం, హబీబ్, హమాలీ కరిముల్లా, గౌండా బాబు, కార్పెంటర్ షబ్బీర్, టైలర్ రమణ, సుమంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పాత గురుకుల పాఠశాలను పునరుద్ధరించాలి

ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ

బ్రహ్మంగారి మఠం - ప్రజా జ్యోతి జూలై 21 బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని ఏళ్ల చరిత్ర ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను యథాస్థానానికి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డి పల్లె అరవింద్ లు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని గురుకుల పాఠశాల ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించి ఎంతోమందిని ప్రయోజకులు ను చేసిందని అలాంటి పాఠశాలను తొట్లపల్లి కి తరలించడం జరిగిందని వారు తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన మహా గురుకులంలో పరిమితికి మించి విద్యార్థులు ఉండడం తో అక్కడ విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించేందుకు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. పాత స్కూల్ కు రక్షణ లేనందున వస్తువులన్నీ కూడా మాయమైపోతున్నాయని అన్నారు . యథా స్థానానికి స్కూల్ తీసుకురావడం వల్ల మండలం డెవలప్మెంట్ అవుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్పందించి సెక్రెటరీ కి కాల్ చేసి యథా స్థానానికి పాత స్కూల్ ను తీసుకురావాలని మండలంలో విద్యార్థులకు సమస్య రాకూడదని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం కావాలని సెక్రటరీ కి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దేవ, డివైఎఫ్ఐ నాయకులు ఓబులేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మం సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జూలై 21 మండల పరిధిలోని రైతులకు ఊరట కలిగించేలా 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మం సాగర్ ఎడమ ప్రధాన కాలువ (లెఫ్ట్ మెయిన్ కెనాల్) ద్వారా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం ఉదయం 11 గంటలకు సాగునీటిని విడుదల చేశారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా రోజుకు 200 క్యూసెక్కుల నీటిని ఎడమ ప్రధాన కాలువ ద్వారా విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నీటివిడుదలతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి సమస్య కొంత మేరకు పరిష్కారం కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పోలిరెడ్డి,పూజ శివయ్య కాపునాడు మండల అధ్యక్షులు ఆకుల వినోద్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మండల కమిటీ ఏకగ్రీవం..

మండల కమిటీకి ఎంపికైన అంగన్వాడీ టీచర్స్...
మండల కమిటీకి ఎంపికైన హెల్పర్స్ ......





చాగలమర్రి , జూలై10 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ; మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఆర్.సి.యం స్కూల్ మైదానంలో శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అయినా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మండల కమిటీ ని టీచర్లు, హెల్పర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఏర్పాటు చేయడానికి పరిశీలకులుగా జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు చంద్రకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఏర్పాటు చేయడానికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సంఘ నియమ నిబంధనలు తెలియజేశారు. చాగలమర్రి మండలం అధ్యక్షురాలుగా హసీనా, ఉపాధ్యక్షురాలు హసనమ్మ, వహీదా, ప్రధాన కార్యదర్శి కాకి సుజాత, సహాయ కార్యదర్శి శ్రీలక్ష్మి, కోశాధికారి ఇందుమతి, సభ్యులు మొక్షవతి, మాబున్నీసా, ఓబులమ్మ, మై మూన్, తదితరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా మచ్చ గుర్రమ్మ, ఉపాధ్యక్షురాలు జ్యోతి, దీప, కోశాధికారి మాబు చాన్ , సుధారాణి, సభ్యులు పద్మావతి, దిల్షద్, కేజియా, లక్ష్మీదేవి, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు -**



**బుట్టాయగూడెం జూలై 20(ప్రజాజ్యోతి):**-గిరిజనుల విద్యా, ఉపాధి అవకాశాల పరిరక్షణకు కీలకమైన జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో ఉన్నారని ఏపి ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు.మంగళవారం బొరగం శ్రీనివాసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ప్రతి నిర్ణయం గిరిజనుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటోందన్నారు. 1/70 చట్టంతో పాటు గిరిజనుల భూ హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమ అంశాలపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందన్నారు.జీఓ నం.3 పునరుద్ధరణ అంశంపై న్యాయ నిపుణులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు సమగ్రంగా చర్చలు జరిపారని తెలిపారు.రాజ్యాంగ, న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తూ గిరిజనులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని కోణాల్లో అధ్యయనం చేస్తోందన్నారు. ఐటిడిఎల పరిధిలో గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మేధావుల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరించి, వాటిని పరిగణనలోకి తీసుకుంటోందన్నారు. గిరిజన యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.గిరిజన ప్రాంతాల్లో రహదారులు,త్రాగు నీరు, వైద్యం, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.ట్రైకార్ ద్వారా గిరిజన యువత స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం మరిన్ని అవకాశాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.గిరిజన మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందన్నారు

# 30 ఏళ్ల తర్వాత గురువులతో ఆత్మీయ కలయిక

**ప్రజా జ్యోతి,ఆమదాలవలస**మెట్టక్కివలస ఎం.యు.పి. స్కూల్ 1992--1995 బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా "గురు వందనం" ఆమదాలవలస, జూలై 21: మెట్టక్కివలస ఎం.యు.పి. స్కూల్‌లో 1992--1995 బ్యాచ్‌లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. ఆమదాలవలసలోని శారద కళ్యాణ మండపంలో "గురు వందనం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు రావులవలస రామారావు, వి.వి. నాగేంద్ర మాస్టర్, బి. రామ్మోహన రావు మాస్టర్, వడ్డి లక్ష్మీబాయి, సవుకారి ఝాన్సీ లక్ష్మీబాయి, వారణాసి లక్ష్మీకాంతం తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఉపాధ్యాయులను సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ, విలువలు, గురువుల పట్ల గౌరవం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తమ వద్ద విద్యాభ్యాసం చేసిన శిష్యులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండటం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. మూడు దశాబ్దాల అనంతరం తమ సహచరులను, గురువులను కలుసుకోవడంతో పలువురు భావోద్వేగానికి గురయ్యారు. పాఠశాల రోజుల అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆత్మీయంగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు తాము విద్యాభ్యాసం చేసిన మెట్టక్కివలస ఎం.యు.పి. స్కూల్‌ను సందర్శించారు. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం, ఆటస్థలాన్ని సందర్శిస్తూ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులు, సహచరులతో కలిసి ఫోటోలు దిగుతూ ఈ అపూర్వ కలయికను చిరస్మరణీయంగా మలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి విజయవంతం చేసిన బంకుపల్లి దుర్గా శ్రీనివాస శర్మ, పేడూరి జగదీష్, పైడిశెట్టి వెంకటరమణ, పుట్రేపు విజయ్, వెంకటరమణ, ప్రసాద్, సతీష్, గిరిజాల జగదీష్, ముత్యాలరావు, తాతపూడి శ్రీనివాసరావు, శేషనపూరి శ్రీనివాసరావు, మండ గోపి, కోరాడ శాంతి, అందవరపు కుసుమలను పలువురు అభినందించారు. గురు-శిష్య బంధానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసింది. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు. కార్యక్రమంలో 1992--1995 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రచారంలో పీక్,అభివృద్ధిలో వీక్

**- వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం**



**దువ్వూరు, జులై 21 (ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అత్యధిక రోజులు కొనసాగిన అనుభవజ్ఞుడనంటూ గొప్పలు చెప్పకున్న నారా చంద్రబాబు నాయుడు రెండేళ్ళ పాలనలో అట్టడుగు స్థానానికి దిగజార్చడంతో కూటమి ప్రభుత్వం ప్రచారంలో పీక్, అభివృద్ధిలో వీక్ అని స్పష్టమైందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.దువ్వూరు మండలం,గుడిపాడు గ్రామంలోని వైస్సార్ సీపీ నేత, దువ్వూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ తుమ్మల మస్తాన్ రెడ్డి స్వగృహంలో మంగళవారం సాయంత్రం రెడ్యం విలేకరులలతో మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము అప్పులు చేయమని, సంపద సృష్టిస్తామని, వై.ఎస్. జగన్ తమ పాలనలో అత్యదికంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని మరో సోమాలియా, శ్రీలంకగా చేశారని విషం చిమ్మి ఓట్లు దండుకుని నేడు ప్రజల్ని నట్టేటముంచారని ఆయన నిశితంగా విమర్శించారు. ఘనాంకాల ద్వారా నీతి అయోజ్ విడుదల చేసిన వివరాల ప్రకారం వై.ఎస్. జగన్ తన 5 ఏళ్ల పాలనలో కేవలం రూ.3,000, 32 వేల కోట్ల అప్పులు చేస్తే, చంద్రబాబు సర్కార్ రెండేళ్లలో రూ 3,000, 52 వేల కోట్ల అప్పులు చేసి జగన్ సర్కార్ 5 ఏళ్ళలో చేసిన అప్పులను కేవలం రెండేళ్లలో అధిగమించి రికార్డులు సృష్టించి, ఆర్థిక స్థితిని దిగజార్చింద న్నారు.జగన్ సర్కార్ 4 ఏళ్ళు నెంబర్ వన్ స్థానంలో కొనసాగిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో చంద్రబాబు సర్కార్ 8వ స్థానానికి దిగజార్చి తన చేతగానితనాన్ని అంగీక రించినట్లైందని ఆయన ఎద్దేవా చేశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు కూటమి సర్కార్‌లో పెట్టుబుడులు వెల్లువలా వస్తున్నాయని బీరాలు పలికినవన్నీ పచ్చి అబద్దాలని స్పష్టమైందని ఆయన విశదీకరించారు. కేంద్ర హోం శాఖ నివేదికలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరు 26వ ర్యాంక్‌కు దిగజారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కంటే చిన్న రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలైన హర్యానా, గోవా, అస్సాం, అండమాన్ నికోబార్ దీవులు ,దాద్రానగర్ హవేలీ, చండీగర్ రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, త్రిపురలు మొదటి 10 స్థానాల్లో ఉంటే వై.యస్ జగన్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు మొదటి స్థానంలో కొనసాగిన ఆర్రప్రదేశ్ 26వ స్థానానికి దిగజారడం కూటమి ప్రభుత్వ పనితీరుకు, అసమర్ధతకు నిలువుటెత్తు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన విరుచుకప డ్డారు.కస్టడీల్లో చంపేయడంలో, అత్యాచారాలు దిగజారడంలో, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నా, భౌతిక దాడులకు దిగుతున్నా, హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడంతో, కూటమి నేతల ఆజ్ఞల ను పోలీస్ బాస్‌ల ఆదేశాలకన్నా ఎక్కువగా పాటించడంతో, పోలీసలు తమ స్థాయిని దిగజార్చి పిర్యాదిదారులనీ ముద్దాయిలను చేయడంతోనే పోలీసుల పనితీరు అదః పాతాలానికి దిగజారిందని ఆయన సవివరంగా వివరించారు. మాజీ మంత్రి వై.ఎస్ వివేకనందరెడ్డి కేసులో వై.యస్.జగన్, వై.ఎస్. భారతమ్మ ప్రమేయమే లేదని అత్యున్నత న్యాయం స్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పినా మంత్రి, టీ. డి.పి వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్ వివేక హత్యకు వైఎస్. జగన్ నే కారకుడంటూ వైయస్సార్ కడప జిల్లా పర్యటనలో భాధ్యతా రాహిత్యంగా, చట్టవ్యతిరేకంగా మాట్లాడడం లోకేష్ నీచరాజకీయానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అదీ కాక తగుదునమ్మా అంటూ వైయస్సార్ సీపీ ని గొడ్డలి పార్టీ అనడం సిగ్గుచేటని,నీతి బాహ్యమైన చర్య అని ధ్వజ మెత్తారు.ఇలాంటి చౌకబారు విమర్శలతోనే శాంతి భద్రతలు దిగజారుతున్నాయన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు వై.ఎస్ జగన్ పై అవాకులు, చెవాకులు, ఆ సందర్భంగా ప్రేలాపనలు మానుకోకపోతే తగిన సమయంలో వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు దువ్వూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ తుమ్మల మస్తాన్ రెడ్డి, గుడిపాడు మాజీ సర్పంచ్ రాజుపాలెం మాబు షరీఫ్, వైఎస్ఆర్ సీపీ బీసీ విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, మైదుకూరు మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి 27 వ వార్డ్ ఇంచార్జ్ బాల దాసు జాకీరయ్యలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు

## జిల్లా స్థాయి లో విశిష్ట ప్రతిభ కనబరిచిన చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సాయి మేఘన



**చింతూరు జూలై 21 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా, చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని పి. సాయి మేఘన, జిల్లా స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి "షైనింగ్ స్టార్ అవార్డు"లిను జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఎమ్మెల్యే ఎం. శిరీష చేతుల మీదుగా, ప్రాంతీయ ఇంటర్మీడియట్ విద్య సంచాలకులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, సమక్షంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం కళాశాలకు గర్వకారణమైంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థిని పి. సాయి మేఘన సాధించిన ఈ ఘనత కళాశాల అధ్యాపకుల అంకిత భావానికి, తల్లిదండ్రుల సహకారానికి, విద్యార్థిని కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు విద్య, క్రీడలు, ఇతర రంగాలలో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పి. సాయి మేఘనను అభినందిస్తూ, ఆమె భవిష్యత్ విజయాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభకు ప్రభుత్వ పురస్కారం.. ఎటపాక విద్యార్థులకు నాలుగు 'ప్రతిభ' అవార్డులు

**ఆదిత్య స్కూల్‌కు మూడు అవార్డులు**

**జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేత**



**ఎటపాక, జూలై 21 (ప్రజాజ్యోతి):** పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే 'షైనింగ్ స్టార్ (ప్రతిభ) అవార్డులు' ఈ ఏడాది ఎటపాక మండలానికి చెందిన నలుగురు విద్యార్థులను వరించాయి. జిల్లా కేంద్రం రంపచోడవరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు ముదిగొండ జశ్వంత్ (560 మార్కులు), గొల్లపల్లి సాహిత్య (549 మార్కులు), పేరాల రిషి ఉండగా, గొల్లగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కళ్యాణి (569 మార్కులు) కూడా ప్రతిభ అవార్డును అందుకుంది. దీంతో ఎటపాక మండలానికి మొత్తం నాలుగు ప్రతిభ అవార్డులు లభించగా, ఒక్క ఆదిత్య స్కూల్‌కే మూడు అవార్డులు దక్కడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో సరియం రాజులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన విద్య నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం అందించిన రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని ఉన్నత విద్య కోసం వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో విధానాన్ని రద్దు చేయాలి

**సీపీఐ డిమాండ్**




**ఎమ్మిగనూరు, జూలై 21(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు చేపట్టిన పెన్‌డౌన్ ను యూనియన్ అధ్యక్షులు నరేంద్ర ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.396ను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో దస్తావేజు లేఖరులు చేపట్టిన పెన్‌డౌన్ సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా, వారి ఆహ్వానం మేరకు సీపీఐ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శిం చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవో నెం.396 అమలుతో వేలాది మంది దస్తావేజు లేఖరుల జీవనోపాధికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే దస్తావేజు లేఖరులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల ఉపాధిపై ప్రభావం చూపే నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు, మల్లికార్జున తిమ్మరాజు, రవికుమార్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ,**

**ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముభారక్ పిలుపు**



**మదనపల్లి జూలై 21 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు 2026 ఆగస్టు 20, 21 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లా నుండి అధిక సంఖ్యలో ఆటో, టాక్సీ, క్యాబ్, గూడ్స్ వాహన డ్రైవర్లు, యజమానులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముభారక్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద మహసభల పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఆటో, టాక్సీ, క్యాబ్, గూడ్స్ వాహన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న డీజిల్, పెట్రోల్, సి.ఎన్.జి. ధరలు, విడిభాగాల ధరల పెరుగుదల, బీమా ప్రీమియంలు, ఫిట్‌నెస్, పర్మిట్, పన్నుల భారం కారణంగా వాహన కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు.ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని, మోటార్ వర్కర్స్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, సామాజిక భద్రత, కనీస పెన్షన్, ప్రమాద బీమా, ఆరోగ్య రక్షణ, పిల్లలకు విద్యా సౌకర్యాలు వంటి డిమాండ్ల సాధన కోసం ఈ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని తెలిపారు.మహాసభల్లో డ్రైవర్లకు కనీస వేతనాల నిర్ణయం, ఈ-చలాన్ల సమస్యలు, పోలీసుల వేధింపుల నివారణ, ఇంధన ధరల నియంత్రణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తరణ, ఆటో స్టాండ్ల అభివృద్ధి, కార్మిక హక్కుల పరిరక్షణ వంటి కీలక అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తారని చెప్పారు.అందువల్ల అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, టాక్సీ, క్యాబ్, గూడ్స్ వాహన కార్మికులు, యజమానులు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మస్తాన్, గుంగులప్ప,కాదర్ భాషా,మబ్బాషా, ఖాదర్ ఖాన్, నర్సింహులు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీఈఓ లకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

**హోలహర్వి జూలై 21, ప్రజాజ్యోతి :-** ఆలూరు నియోజకవర్గం లో గత 12 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఎంపీఈఓ లకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని ఆలూరు మండల కేంద్రములో ఎంపీఈఓ లు ధర్నా నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కొరకు ఆలూరు నియోజకవర్గం సిపిఎం ,సిపిఐ, రైతు సంఘాలు ఎంపీఈఓ లకు మద్దతుగా ధర్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీఈవోలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలోనే వచ్చే సర్వీస్ పొడగింపు. రెన్యూవల్ జి. ఓ ఈ సంవత్సరం ఇంతవరకు రాలేదని, దాని కారణంగా మార్చి నెల నుండి 5 నెలలుగా జీతాలు కూడా అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరత, టెక్నికల్ ఆలస్యం పేరుతో వేతనాలు ఆపివేయడం వల్ల ఎంపీఈఓ లు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ ,రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే ఎంపీఈవోల జీతాలు చెల్లించాలని శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే వారి డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు.



1.నాన్-శాంక్షన్ పోస్ట్ నుండి శాంక్షన్ పోస్ట్‌గా మార్చాలి.
2. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలి.
3. సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ. 35,000/- వేతనం అమలు చేయాలని
4. హెల్త్ కార్డులు, ఎక్స్ గ్రేషియా/గ్రాట్యుటీ సదుపాయం కల్పించాలి
5. మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలి. 6. ఎంపీఈవోస్ నిధులు కొరత సాకులు చెప్పకుండా పాత పద్ధతిలో ఉన్న సి యఫ్ యం యస్ ద్వారా ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో కొత్తగా మరో 15 రిటైల్ మాల్స్..

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రిటైల్ రంగానికి లభిస్తున్న ఆదరణతో మరో 15 కొత్త మాల్స్ ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం 30కి పైగా మాల్స్ ఉండగా.. కొత్తగా 6 గ్రేడ్-1, పలు గ్రేడ్-2 మాల్స్ జతకానున్నాయి. సంధ్య లులూ, ఫోరం మాల్, వంశీరామ్, బ్రూక్‌ఫీల్డ్ వంటి దిగ్గజ మాల్స్ రాబోతున్నాయి. కాగా, నిర్వహణ భారం, ఆధునిక పోటీ తట్టుకోలేక పాత మాల్స్ క్రమంగా ఆస్పత్రులు, కామర్షియల్ టవర్లుగా మారుతున్నాయి. మరోవైపు నగరంలోని అన్ని దిక్కులా మాల్స్ కల్చర్ విస్తరిస్తున్నట్లు అనరాక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.హైదరాబాద్ మహానగరంలో రిటైల్ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. మాల్స్ సంస్కృతి నగరంలో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. తాజాగా అందిన వివరాల ప్రకారం.. ఈ సంవత్సరాంతానికి లేదా వచ్చే ఏడాది నాటికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్తగా మరో 15 మాల్స్ ప్రారంభం కానున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో చిన్నవి, పెద్దవి కలిపి 30కి పైగా మాల్స్ అందుబాటులో ఉన్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని అనరాక్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ పరిశోధనా సంస్థలు వెల్లడిస్తున్నాయి.ఒకప్పుడు కేవలం సెంట్రల్ హైదరాబాద్ ప్రాంతానికే పరిమితమైన మాల్స్, ఇప్పుడు నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటూ నగర నలుమూలలకూ విస్తరించాయి. కొత్తగా రాబోతున్న వాటిలో ఆరు మాల్స్ గ్రేడ్-1 కేటగిరీకి చెందినవిగా ఉండనున్నాయి. దీంతో నగరంలో గ్రేడ్-1 మాల్స్ సంఖ్య 9 నుంచి 15కి చేరనుంది. మరోవైపు.. కొత్తగా అత్యాధునిక మాల్స్ రూపుదిద్దుకుంటుండటంతో పాత మాల్స్ నిర్వహణ తీవ్ర భారంగా మారి తెరమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కొన్ని పాత మాల్స్ ఇప్పటికే ఆస్పత్రులుగా, వాణిజ్య సముదాయాలుగా రూపాంతరం చెందుతుండగా.. మరికొన్ని మాల్స్ నిర్మాణ దశలోనే ఇతర వాణిజ్య సంస్థలుగా మారిపోతున్నాయి.నగరంలో రాబోతున్న ప్రధాన గ్రేడ్-1



మాల్స్ చూసినట్లయితే.. నార్సింగి వద్ద దేశంలోనే అతిపెద్ద మాల్స్‌లో ఒకటిగా సంధ్య లులూ మాల్ రానుంది. రాజేంద్రనగర్‌లోని ప్రెస్టీజ్ సిటీలో దాదాపు 12 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫోరం మాల్ నిర్మితమవుతోంది. గచ్చిబౌలి పరిసరాల్లో యూనిటీ మాల్, నార్సింగి వద్ద లగ్జరీ మాల్‌గా వంశీరామ్ మాల్, కోకాపేట వద్ద ఏరియా బై ఫెయిర్‌మౌంట్, కర్మాన్‌ఘాట్ వద్ద కొలీసియం మాల్ రూపుదిద్దుకుంటున్నాయి. వీటితో పాటు నానక్‌రామ్‌గూడ వద్ద ఎస్ఏఎస్ ఐ-టవర్స్ రిటైల్, రాయదుర్గంలో బ్రూక్‌ఫీల్డ్ కే రహేజా కార్ప్ మాల్, డౌన్ టౌన్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు మీడియం అండ్ కమ్యూనిటీ కేటగిరీ కింద రాబోతున్న గ్రేడ్-2 మాల్స్ నగరంలో రీజినల్ రిటైల్ అవసరాలను తీర్చనున్నాయి. హస్తినాపురంలో హెచ్ఎస్ఆర్ ఆర్క్ మాల్, మణికొండలో రామిరెడ్డి మాల్, బాలానగర్‌లో స్టార్ లైట్ మాల్, బండ్లగూడ పరిసరాల్లో టామ్రా మాల్ నిర్మాణంలో ఉన్నాయి. ఆధునిక సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అంతర్జాతీయ బ్రాండ్లతో వస్తున్న ఈ కొత్త మాల్స్ రాకతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ స్వరూపమే మారిపోనుంది.

# ఐ అండ్ పిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ ను కలిసిన జాస్ నేతలు

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 21 ప్రజా జ్యోతి** కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. రమేష్ ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇండియా(జాస్)నేతలు గుండ్రాతి విజయకుమార్, ఎస్ వి. రమణ, ఎన్. వి. సుబ్బారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. జర్నలిస్టులకు మూడవ విడత లో ఇవ్వవలసిన అక్రిడేషన్లు త్వరగా మంజూరు చేయించాలని కోరారు.అక్రిడేషన్లు పొందిన చాలామంది జర్నలిస్టులు హెల్త్ కార్డు కొరకు దరఖాస్తు చేయడం లేదని, వారిపై ప్రత్యేక దృష్టి సారించి జర్నలిస్టులందరూ దరఖాస్తు చేసుకునేలా చైతన్య పరచవలసిన అవసరం ఉందని కోరారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ 50% ఇవ్వవలసి ఉండగా చాలామంది యాజమాన్యాలను సహకరించడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. సానుకూలంగా స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ జర్నలిస్టులందరికీ తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.



## కూనవరం మండల్ టాపర్‌కు 'షైనింగ్ స్టార్ అవార్డు'

**కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సత్కారం**




**కూనవరం, జూలై 21 (ప్రజా జ్యోతి):**కూనవరం మండలానికి చెందిన చెలికాని హర్షిత్ సాయి సచిన్ పదో తరగతి పరీక్షల్లో 600కు 562 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచి విశేష ప్రతిభ కనబరిచాడు. ఈ విజయానికి గుర్తింపుగా పోలవరం జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక "షైనింగ్ స్టార్ అవార్డు"లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.కూనవరం గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన హర్షిత్ సాయి సచిన్, విజయ సాధన హై స్కూల్ విద్యార్థిగా అత్యుత్తమ ఫలితాలు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆయనను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హర్షిత్ సాయి సచిన్ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- పలు పాఠశాలలను పరిశీలించిన ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండలం లో లు గు జెడ్పీ. హెచ్.ఎస్ పాఠశాలను కేజీబీవి వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత వంటశాల పరిశుభ్రత ఆహార పదార్థాల నిల్వ త్రాగునీటి సౌకర్యాలు పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం పరిశుభ్రమైన పోషక విలువలు కలిగిన నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు వంట సిబ్బందికి సూచించారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పాఠశాలలు ,వసతి గృహాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.





## నేడు బద్వేల్‌లో 'ప్రజా దర్బార్'

**సమస్యల పరిష్కారానికి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ**

**అవసరమైన పత్రాలతో హాజరుకావాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 21 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్జీవో కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం (జూలై 22) ఉదయం 10:00 గంటల నుండి 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించనున్నారు. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కడప జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, మరియు ఇతర ప్రజా సమస్యలను నేరుగా తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పార్టీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో కోరాయి. ఈ ప్రజా దర్బార్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులతో పాటు, ప్రజల నుండి అన్ని రకాల వినతులు, ఫిర్యాదులు మరియు గ్రీవెన్స్ దరఖాస్తులను స్వయంగా స్వీకరిస్తారు. అనంతరం సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోనున్నారు. కావున సమస్యలు ఉన్న ప్రజలు తమకు సంబంధించిన అవసరమైన పత్రాలతో (డాక్యు మెంట్లతో) ఈ కార్యక్రమానికి హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గారి కార్యాలయం విజ్ఞప్తి చేసింది.



## రెండు అంతస్తులు పైకి మహిళాతో నీరు మోయిస్తున్న బ్రహసమేధ్యం సచివాలయం సిబ్బంది

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం బ్రహ్మశమేధ్యం సచివాలయం లో మహిళా తో రెండు అంతస్తులు పైకి త్రాగునీరు మరియు బాత్రూం లోకి మోయిస్తున్నారు. ప్రక్కన ఉన్న పాఠశాల మంచి నీరు కుళాయి వద్దనుండి వయసు మళ్లిన మహిళతో రెండు అంతస్తుల పైకి మోయిస్తున్నారు మీడియా వారు అడగగా పైకి నీరు రావడం లేదని ఎప్పటినుండో మోటార్లు పనిచేయడం లేదని ప్రతిరోజూ సిబ్బంది త్రాగడానికి మరియు బాత్రూంలోకి మోస్తానని ఆమె తెలిపారు





# వరుణ్ తేజ్‌తో మారుతి నెక్స్ట్ ప్రాజెక్ట్

ప్రభాస్ ది రాజాసాబ్ తర్వాత దర్శకుడు మారుతి ఇప్పటి వరకు తన ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో కాస్తా గ్యాప్ ఇచ్చారు. గతేడాది డిసెంబర్‌లో వచ్చిన ది రాజాసాబ్ రెబల్ స్టార్ అభిమానులను నిరాశపర్చిన సంగతి తెలిసిందే. దీంతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటనేది టాలీవుడ్‌లో చర్చ మొదలైంది. ప్రస్తుతం మారుతి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టినట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం నడుస్తోంది. తన తర్వాత మూవీ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో ప్లాన్ చేస్తున్నారని లేటెస్ట్ టాక్. వరుణ్ హీరోగా ఓ కొత్త కథను తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. ది రాజాసాబ్ తర్వాత మారుతి తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కాగా.. వరుణ్ తేజ్ ప్రస్తుతం కొరియన్ కనకరాజుతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఆ తర్వాత నిహారిక నిర్మిస్తున్న బరి అనే చిత్రంలో నటించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల అనంతరం మారుతి-వరుణ్ తేజ్ కాంబోలో మూవీ పట్టాలెక్కే ఛాన్స్ ఉందని టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందేమో వేచి చూడాల్సిందే.

# చరణ్ కోసం సెంటిమెంట్ బ్రేక్ చేయనున్న సుకుమార్..

### హీరోయిన్‌గా ఆమె పేరు జోరుగా వినిపిస్తోందిగా..!

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది. ఇక రష్మిక కెరీర్ విషయానికి వస్తే ఈ అమ్మడు నేషనల్ క్రష్‌గా దూసుకుపోతూ అన్ని భాషలలో వరుస సినిమాలు చేస్తూ కెరీర్‌లో బిజీగా ఉంది.





# షూటింగ్ లొకేషన్‌లో కాలు జారి కిందపడ్డ బాలయ్య..

## వెంటనే ఆసుపత్రికి తరలించిన చిత్ర యూనిట్

నందమూరి బాలకృష్ణ ఈ వయస్సులోను కుర్ర హీరోలతో పోటీ పడి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు.దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో కూడిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బాలకృష్ణ-కొరటాల శివ కాంబినేషన్‌పై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంది. గతంలో బాలయ్య కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'సింహా' చిత్రానికి కొరటాల శివ రచనా సహకారం అందించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డైలాగ్‌లు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు దర్శకుడిగా కొరటాల, బాలయ్యతో సినిమా చేస్తుండటంతో అదే స్థాయి మాస్ ట్రీట్ మరోసారి దక్కుతుందనే అంచనాలు అభిమానుల్లో ఉన్నాయి.బాలకృష్ణ కెరీర్‌లో 'సమరసింహా రెడ్డి', 'నరసింహ నాయుడు', 'సింహా', 'వీరసింహారెడ్డి' వంటి ఫ్యాక్షన్ నేపథ్యంలో వచ్చిన చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. అందుకే బీబీఖ112 కూడా అదే తరహా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'గాడ్ ఆఫ్ వార్'లో కియారా అద్వానీ?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'లో నిజంగానే కియారా హీరోయిన్‌గా ఎంపికైతే.. తొలిసారి ఎన్టీఆర్ సరసన పూర్తి స్థాయి కథానాయికగా కనిపించే అవకాశం ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. అయితే ఇవి కేవలం అభిమానుల అభిప్రాయాలే తప్ప, సినిమా ఫలితాలతో నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,